بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ     نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ     وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపుటి 1

సంచిక 18

వార పత్రిక

# బదర్

ఖాదియాన్

The Weekly **BADAR** Qadian TELUGU

వార్షిక చందా 300/-రూ॥

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

www.akhbarbadrqadian.in

01 షవ్వాల్ 1437 హి.ఖ, 07 వఫా 1395, హి.శ, 07 జులై 2016


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మొమినీన్ అయ్యదహు తాలా బినస్రిహిల్ అజీజ్ అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు. అల్‌హందులిల్లాహ్.

జమాఅత్ సభ్యులు హుజూరే అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించ గలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచు సహాయ, సహకారాము అందించుగాక! (ఆమీన్)

**అల్లాహ్ తాలా "هُدًی لِّلۡمُتَّقِیۡنَ" సూక్తిలో ఈ విధముగా వాగ్దానం చేసినాడు. ఒకవేళ ఎవర్రైనా అతని గ్రంధాలను, అతని ప్రవక్తలను విశ్వసించెదరో వారిని మిక్కిలి మార్గదర్శకులుగా మార్చును, అల్లాహ్ తాలా అతని కన్నులను తెరుచును, అతని పరస్పర వాక్కులతో, సంభాషణల పర్వంను అనుగ్రహించును. మరియు గొప్ప గొప్ప నిదర్శనాలను వారికి చూపును. చివరికి అతడు ఎంత వరకు వృద్ధి చెందుననగా ఈ ప్రపంచములోనే దేవున్ని వీక్షించును, ఒక దేవుడున్నాడని ఖచ్చితమైన విశ్వాసంను కల్గియుండును. పూర్తి సంతృప్తిని పొందును.**

## ఉపదేశములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

"هُدًی لِّلۡمُتَّقِیۡنَ" తెలుపడంలో అల్లాహ్ తాలా యొక్క ఉద్దేశము ఏమిటనగా వివిధ అనుగ్రహముల నుండి మానవునికి ఏమెరకైతే ఇవ్వబడినవో, ఉదా॥ అతని ప్రాణం, ఆరోగ్యం, విజ్ఞానం, బలం, ధనం మొ॥నవి. వాటి సాధనలో మానవుడు కేవలం తన వంతుగా ప్రయత్నిస్తు "مِمَّا رَزَقۡنٰہُمۡ یُنۡفِقُوۡنَ" వరకు మాత్రమే స్వచ్ఛతను కనబర్చుతు చేరుకోగలడు. అంతకు మించి మానవుని శక్తులు ఏమాత్రం పని చేయవు. కాని అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌ను విశ్వసించిన వారిని ఒకవేళ వారు "مِمَّا رَزَقۡنٰہُمۡ یُنۡفِقُوۡنَ" వరకు తమ స్వచ్ఛతను చూపుతు చేరుకున్నచో "هُدًی لِّلۡمُتَّقِیۡنَ" సూక్తిని అనుసరించి వారి ఆరాధనలలో వారిని అత్యంత ఉన్నతమైన శిఖరానికి చేరవేయుదునని వాగ్దానం చేసినాడు. ఇందులో గల అద్భుతం ఏమిటనగా ఈ శక్తి అతనిలో గల త్యాగస్ఫూర్తి ☆ వలన ఇవ్వబడును, అనగా తన వద్దనున్న ప్రతి ఒక్కటి తనది కాదు, అల్లాహ్‌దేనని అతను మనసా, వాచా, కర్మన విశ్వసించవలెను. అంతేగాకుండా అతను మానవ సేవలో ఉపయోగించిన ప్రతి వస్తువు తనదేనని ఎప్పుడైన, ఎక్కడైన ఎవరికైనా ఆలోచన వచ్చునట్లుగా కూడ ప్రవర్తించకూడదు. ఉదా॥ ఉపకార ప్రక్రియ వలన ఒకరు తన ధనంను ఇతరులకు ఇచ్చినట్లుగా ఎక్కడైన ఎవరి ద్వారానైన తెలియునట్లు ప్రవర్తించవచ్చును. ఇలాంటి చర్యలను చాలా అల్పతత్వం గలవిగానే భావించబడును. ఎందుకనగా అతడు ఆ వస్తువును తనదిగా భావించినప్పుడు మాత్రమే అలా ప్రవర్తించ గలడు. కావున "هُدًی لِّلۡمُتَّقِیۡنَ" సూక్తిని అనుసరించి అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌ను విశ్వసించిన వారిని అట్టి అల్ప స్థాయి నుండి ఉన్నతమైన స్థాయికి చేర్చును. తద్వారా అతడు తన వస్తువులన్నింటిని అల్లాహ్ తాలా యొక్క వస్తువులుగా భావించును. అంతేగాకా ఇతరులకు తెలుపవలెనన్న కోరిక అతని హృదయం నుండి కనుమరుగవును. ఆపై అతని హృదయంలో మానవ సమాజం పట్ల ఒక మాతృమూర్తికి గల ప్రేమాభిమానాలు లేదా అంతకన్న అధికమైన ప్రేమాభిమానాలు కూడ కల్గును. ఏ వస్తువు కూడ అతనిదై ఉండదు. అన్ని అల్లాహ్ తాలావిగానే భావించును. ఇది కేవలం పవిత్ర ఖుర్‌ఆన్‌ను, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను మనస్ఫూర్తిగా విశ్వసించినప్పుడే సాధ్యమవుతుంది. అలా విశ్వసించనిచో సాధ్యముకాదు. కావున పవిత్ర ఖుర్‌ఆన్‌ను, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించకుండా కేవలం అప్రయోజనమైన ఏకత్వ వాదన వలన విముక్తిని పొందాలను కొనేవారు ఎంతటి మూర్ఖులు. అంతేగాక ఇలాంటి వారు మనస్ఫూర్తిగా అల్లాహ్‌ను విశ్వసించక పోగా, ప్రపంచపు తుచ్ఛ కోరికలు, స్వార్ధ బుద్ధుల నుండి కూడ దూరంగా ఉండలేరని పరిశీలనలో మనకు తెలుస్తుంది. వాస్తవానికి వారు ఏదైన ప్రావీణ్యతలో వృద్ధి చెందవలసినది. మానవుడు స్వయంగా ఏకేశ్వరోపాసను సాధించుకోగలడనే వారి వితండ వాదన కూడ వ్యర్ధమైనదే. ఏకేశ్వరోపాసనం కేవలం అల్లాహ్ తాలా యొక్క గ్రంధము ద్వారనే లభించును. కాని తన శక్తి సామర్ధ్యంలతో దానిని సాధించగలమని భావించే వారందరు అన్యారాధకులే. అదే విధముగా దైవ గ్రంధములను విశ్వసించు విషయంలో మానవుని ప్రయత్నం కేవలం నిష్పాపరతను స్వీకరించుతు అతని గ్రంధములను విశ్వసించి, సహన శీలితో వాటి ఆదేశాలను అనుసరించుటకు అనుగుణంగా నుండును. ఇంతకు మించి మానవునిలో శక్తి సామార్ధ్యములు ఉండవు. కాని అల్లాహ్ తాలా "هُدًی لِّلۡمُتَّقِیۡنَ" సూక్తిలో ఈ విధముగా వాగ్దానం చేసినాడు. ఒకవేళ ఏవరైన అతని గ్రంధాలను, అతని ప్రవక్తలను విశ్వసించెదరో వారిని మిక్కిలి మార్గదర్శకులుగా మార్చును, అల్లాహ్ తాలా అతని కన్నులను తెరుచును, అతని పరస్పర వాక్కులతో, సంభాషణల పర్వంను అనుగ్రహించును. ☆ మరియు గొప్ప గొప్ప నిదర్శనాలను వారికి చూపును. చివరికి అతడు ఎంత వరకు వృద్ధి చెందుననగా ఈ ప్రపంచములోనే దేవున్ని వీక్షించును, ఒక దేవుడున్నాడని ఖచ్చితమైన విశ్వాసంను కల్గియుండును. పూర్తి సంతృప్తిని పొందును. దేవుని గ్రంధము తెలుపునది ఏమనగా, ఒకవేళ మీరు నాపై పూర్తి విశ్వాసాన్ని కల్గియున్నచో, నేను మీపై కూడ అవతరించెదను. ఇందుకే హజ్రత్ ఇమాం జాఫర్ సాదిక్ రహ్మతుల్లాహి ఈ విధముగా తెలిపిరి: నేను ఎంతో స్వచ్ఛతతో, అభిమానంతో, ప్రీతితో దైవగ్రంధ పారాయణము చేసినందుకు ఫలితంగా అది దైవవాణి రూపంలో నాపై కూడ అవతరించ సాగినది. కాని దురదృష్టం ఏమిటనగా దైవ వాక్కులు అనగా నేమి? అల్లాహ్ తాలా ఏయే ఏయే పరిస్థితులలో ఒక వ్యక్తితో సంభాషించును అనే విషయాలను ప్రజలు గ్రహించడం లేదు. పైగా కొందరు మూర్ఖులు షైతాన్ మాటలను కూడ దైవవాణీలుగానే భావించుచున్నారు. వారికి షైతాన్ - దైవ వాణిలలో గల వ్యత్యాసం కూడ తెలియడం లేదు. కావున గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటనగా దైవవాణి కొరకు గల ప్రధమ నిబంధన ఏమిటనగా మానవుడు పూర్తిగా దైవధ్యానంలో లీనమైపోవాలి, షైతాన్ ప్రేరేపిత ఏ ఆంశపు ఆనవాలు కూడ అతనిలో ఉండకూడదు. ఎందుకనగా ఎక్కడైతే మృతముండునో అక్కడ తప్పకుండ కుక్కలు ప్రోగు అవును. అందుకొరకే అల్లాహ్ తాలా "هَلۡ اُنَبِّئُکُمۡ عَلٰی مَنۡ تَنَزَّلُ الشَّیٰطِیۡنُ تَنَزَّلُ عَلٰی کُلِّ اَفَّاکٍ اَثِیۡمٍ" అని తెల్పినాడు. కాని ఎవరిలోనైతే షైతాన్ తత్వం లేకుండునో, అతడు ఈ ప్రాపంచిక జీవితం నుండి మరణం పొందిన వారి వలే ఎలాంటి సంబంధము లేకుండా ఉండి, సత్కార్యాల, విధేయుల జీవితంను జీవించుతు అల్లాహ్ ఆశ్రయంలో చేరిన వారిపై షైతాన్ దాడులు చేయలేదు. ఈ విషయమును గూర్చియే అల్లాహ్ తాలా "اِنَّ عِبَادِیۡ لَیۡسَ لَکَ عَلَیۡہِمۡ سُلۡطٰنٌ" అని తెలుపెను. ఎవరైతే షైతాన్‌ను అనుసరించెదరో, షైతాను తత్వంను తమలో పొందుదురో వారి వైపునకే షైతాన్ పరుగిడును. ఎందుకనగా వారు షైతాన్ వేటకు బలైనవారు.

---

☆ ఇందుకు గల కారణం ఏమిటనగా మానవుడు బలహీనుడై నందు వలన మానవుని స్వభావంలో లోభితనం ఉండును. ఒకవేళ అతనికి ఒక బంగారు పర్వతమును ఇచ్చినను అతనిలో కొంత భాగమైనను లోభితనం ఉండును. అందువలనే అతడు తన సంపదను తన స్వహస్తముల ద్వార కోల్పోవడంను ఇష్టపడడు. కాని "هُدًی لِّلۡمُتَّقِیۡنَ" సూక్తి ప్రకారం ఒక అదృశ్య శక్తి అతనిలో ఎర్పడుతుంది. అప్పుడు అతనిలోని లోభితనం, తుచ్ఛ కోరికలు అన్ని దూరమై మనస్సు నిర్మలంగా మారుతుంది. అప్పుడు అన్ని సంపదల కన్న దైవ ప్రీతియే మక్కువైనదిగా భావించును. అందువలనే అతడు ఈ భూమండలంపై అంతమొందు సంపధను ప్రోగు చేయకుండా పరలోకంలో పనికి వచ్చు సంపదను ప్రోగు చేయడం ప్రారంభించును.

☆ వాస్తవానికి సంపూర్ణ అనుసరణ అనగా ఆ రూపంనే, ఆ కాంతినే తన హృదయంలో చిత్రికరించు కోవలెను. "దకల్తున్నారా హత్తా సిర్తున్నారా"

(హఖీఖతుల్ వహి, రుహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 140-142)


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం :-**

(10.7.2015 నాటి హుజూర్ గారి జుమా ప్రసంగం రంజాన్‌ను గూర్చి)
(2 భాగం)

ముహ్‌సిన్ అనగా ఇతరులతో శ్రేష్ఠముగా వ్యవహరించు వారు. నిష్టాపరతను అవలంభించు వారు, విద్యావంతులు, అల్లాహ్ నుండి అందిన షరతులన్నింటిని పాటించు వారు. అందుకే అల్లాహ్ తాలా కేవలం వివేకవంతులైన, మరియు తప్పులు చేయని వారికి, మరియు తమ పాపముల వలన దేవుడు శిక్షించుతాడు అని భయ బ్రాంతులు చెందేవారికి, మరియు తమ పాపములకు ప్రతిఫలం గూర్చిన భయం వలన తమ హృదయంలో పదే పదే అల్లాహ్‌ను జ్ఞప్తి చేసుకునే వారికి తన కరుణ సమీపంలోనే ఉంటుందని తెలుపుచున్నాడు. తప్పు చేయడానికి భయపడే వారితో పొరపాటున ఏదేని తప్పు జరిగినచో వారు దైవ భీతి చెందుచు అల్లాహ్ శరణంను కొరుకున్నచో అట్టి వారిపై కూడ అల్లాహ్ కరుణ కురిపించును. వారి ప్రార్ధనలు అంగీకరించబడును. అల్లాహ్‌పై ఎవరి ఒత్తిడి ఉండదు, తమ ప్రార్ధనలను తప్పకుండ స్వీకరించమని ఏ ఒక్కరు కూడ అతనిపై ఒత్తిడి చేయలేరు. తన కరుణ ఎల్లప్పడు సత్కార్యాములు చేయు నిష్టాపరులతో, దైవభీతితో తమ జీవితాన్ని కొనసాగించే వారితో, మరియు ఇతరులకు సహాయం చేయువారితో, మరియు ఇతరుల హక్కులను చెల్లించు వారితోనే ఉంటుందని, యుండబోతుందని అల్లాహ్ తాలా పదే పదే తెలుపుచున్నాడు.

దుఆలు ఆమోదించ బడుటకు ఉపకారి అయి ఉండవలెను, ఉపకారి కూడ తన ఉపకార స్వభావాన్ని ముందుంచు కొనుచు వాస్తవమైన ఉపకారిగా తీర్చిదిద్దుకోవలెను. కావున ఇది సాధారణమైన అంశం కాదు. సాధారణ పనులు చేయుచు మానవుడు ఉపకారి కాజాలడు. ఆ స్థాయి పొందుటకు తన సత్కార్యాములను ఉన్నతమైన స్థాయికి చేర్చటం అనివార్యము. ఆం హజ్రత్ సల్లల్లాహ్ అలైహి వసల్లం తెలిపిన ఉపకారి అర్ధంను క్షుణ్ణంగా పరిశీలించినచో మన ఆరాధనల స్థాయి ఇదియేనా? అని మనము తప్పక కలత చెందెదము. మనము చేయు ప్రతి పనిలో ఆంహజ్రత్ సల్లల్లాహ్ అలైహి వసల్లం నిర్దేశించిన ప్రమాణమును పాటించు చున్నామా? అనే సందేహము మనకు కల్గుతుంది. మరి ఆ ప్రమాణము ఏమిటి? ఆం హజ్రత్ సల్లల్లాహ్ అలైహి వసల్లం ఉపకారిని గూర్చి నిర్దేశించిన ప్రమాణం ఏమనగా ప్రతి పని చేయు చున్నప్పుడు తాను అల్లాహ్‌ను చూస్తున్నానని భావించుకొను వాడు ఉపకారి, లేదా కనీసం తాను చేయుచున్న ప్రతి పనిని అల్లాహ్ తాలా చూచుచున్నాడని భావించేవారే వాస్తవమైన ఉపకారులు.

కావున ఈ స్థితి మన ఆరాధనలలో మరియు మనము చేయు ప్రతి పని సమయంలో నెలకొన్నచో మన నుండి ఎలాంటి తప్పిదములు జరగవు. మరియు దైవభీతిలో ఎలాంటి ఆటుపోట్లు ఏర్పడవు. ఏనాడు కూడ ఇతరులతో చెడుగా ప్రవర్తించము. ఏనాడు కూడ ఇతరుల హక్కులకు భంగము కల్గించము. అంతేగాకా ఇతరులకు నష్టము చేకూర్చవలెనని, లేదా ఇతరుల హక్కులకు భంగము కల్గించ వలెనను ఆలోచనలు కూడ ఏనాడు మనకు కలుగవు. కావున మనము క్షుణ్ణంగా గమనించినచో ఇస్లాం అదేశాల ఆచరణను ఏ అంశం నుండి ప్రారంభించినా కూడ లేదా అల్లాహ్ తాలా యొక్క ఏ ఆదేశమును తీసుకొనిన లేదా రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఏ ఆజ్ఞనైన లేదా ఏ ఉపదేశమునైన చూసినచో అవన్నియు ప్రత్యక్షంగానైన, పరోక్షంగానైన కేవలం అల్లాహ్ హక్కులను, మరియు అతని భక్తుల హక్కులను నెరవేర్చుటను ప్రోత్సహించునవిగానే ఉండును. మన దుఆ స్వీకరించబడవలెనని, అల్లాహ్ కరుణకు అర్హులము కావలెయునని, అతని అనుగ్రహమును పొందవలెనని మనము చాలా ఆశించు చుంటాము కాని ఆ స్థాయిని పొందుటకు అనుసరించ వలసిన ఆచరణలను మనము ఆచరించడం లేదు. లేదా మనలో చాలా వరకు ఆచరించడం లేదు. లేదా ఒక విశ్వాసి ఆచరించునట్లుగా మనము క్రమం తప్పకుండ ఆచరించడం లేదు. అల్లాహ్ తాలా కరుణామయమైన దశకం నుండి కొనసాగుతున్నామని మనము సంతోషపడుదుము. కాని మనము ఆ కరుణను పొందుటకు ఏ విధమైన ప్రయత్నములు చేయుచున్నామని లేదా ఎలాంటి ప్రయత్నములు చేయవలెనో అని ఆలోచించము. ఏదేని పాపము చేసినందుకు లేదా తప్పిదములకు విధించు శిక్ష నుండి తప్పించుకొనుటకు మనము కూడ పాపాత్ముల వలె, తప్పుడు పనులు చేయువారి వలె కొంత సమయము ఆర్తనాదాలు చేసి అతని కరుణను పొందుచు ఆ శిక్ష నుండి బయట పడుచున్నామా? లేదా తమను తాము ఉపకారిగా భావించుకొనుచు ఎల్లప్పడు దైవ భీతిని కలిగి యుంటానని వాగ్దానం చేయువారి వలె, ఎల్లప్పడు ఇతరులకు సహాయం చేయువారి వలె, లేదా రమజాన్ మాసం వలన ఎల్లప్పడు తమలో మార్పును ఆశించుచు ప్రయత్నించు వారి వలె, ప్రయత్నించిన వారి వలె తమ జీవనమును కొనసాగించు చున్నామా?

కావున అల్లాహ్ కరుణను సదా మనతో యుండునట్లు ఆకర్షించుటకు కృషిచేయవలెయును, కృషిచేయుటకు ప్రయత్నించవలెను. కేవలం తాత్కలికంగా, కొద్ది సమయం వరకు మనము శిక్షల నుండి తప్పించుకొని, సమయం దాటి పోగానే మరల మొదటి స్థితికి చేరుకోకూడదు. ఈ కరుణ అను ఒక పదములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మన జీవన ప్రణాళికకు ఒక నిధిని అందించిరి. అనగా రమజాన్ ప్రారంభ దశకంలో ఈ కరుణను అన్వేషించుము. అనంతరం ఈ కరుణను మన జీవిత భాగము చేసుకొందుమని ప్రతిజ్ఞ చేసుకొనుము. ఒక విశ్వాసికి ఈ పది రోజుల శిక్షణ తదుపరి జీవనంనకు మార్గము చూపును. కాని తన కార్యములో నిమగ్నమైన షైతాన్ అనుక్షణం మనలను వెంబడించును. దారి మళ్ళించు కార్యములో నిమగ్నమై యున్నది. సత్కార్యముల నుండి దారి మళ్ళించు పనిలో నిమగ్నమై యుండును. అందుకే కరుణను పొందిన తదుపరి దానిని స్థిరముగా నిలుపుకొనుటకు అల్లాహ్ తాలా సహాయ సహకారముల అవసరం గలదు. కావున అట్టి సహాయంను ఆశించుటకు మనము ఎలాంటి కార్యనిర్వాహణను ఎంచుకొనాలి? సమాధనంగా ప్రవక్త గారు ఇలా తెలిపిరి. మన ఆచరణ సదా ఆచరణాత్మకంగా యుండుటకు ఆ పది రోజులు మనము అల్లాహ్ సహాయంను, శక్తిని కోరుకొన వలెయును. శక్తి అనగా పశ్చాత్తాపము. ప్రవక్త గారు మరల ఇలా తెలిపిరి. రెండవ దశకం క్షమాపణ దశకం. నేను ప్రారంభములో తెలిపినట్లు కేవలం ఆర్తనాదాలు చేయువారి పాపములను క్షమించి అతనిని తన కరుణామయమైన దుప్పటిలో చేర్చుకొనును. మరియు అతనిపై తన అనుగ్రహమును కురిపించును. కాని ఒక విశ్వాసి ఈ కరుణ, క్షమాగుణ లక్షణాలను తమ జీవిత భాగములుగా మలచు కొనవలెయును. మరియు వాటి ప్రభావం తమ ప్రార్ధనలలో, ఇతరులకు సహాయం అందించు సమయంలో, పశ్చాత్తాప సమయంలో తప్పక కన్పించ వలెయును. తమ కర్మలను పరీక్షించుకొనవలెయును. ఎప్పడైతే ఇవన్ని సాధ్యమగునో అప్పడే అల్లాహ్ తాలా తన కరుణకు మనలను అర్హులను చేయును. అతని కరుణామయమైన ద్వారములను మన కొరకు తెరచును. ఎప్పడైతే ఈ స్థితికి మనము చేరుకొంటామో అప్పడే అల్లాహ్ తాలా మనకు సత్కార్యాములు చేయు భాగ్యమును అందించును. పట్టుబడతాము అనే లేదా మరే విధమైన చెడ్డపేరు రాకుడదనే భయం యుండును. మరల వారు ఇలా తెలిపిరి. ఈ భయం వారిని ఈ లోకంలో నరకమునకు గురి చేయును. కావున దైవభీతి కలవారు ఈ ప్రపంచంలో, పరలోకంలో స్వర్గమును సాధించు కొనుచున్నారు. మరల ఇలా తెలిపిరి. అల్లాహ్ తాలా వైపు ముందడుగు వేయడం, విశ్వాసంలో వృద్ధి చెందడమే స్వర్గము. వాటి నుండి దూరముండడమే నరకం. కావున దేవుని ఆదేశాలను ఆచరించుచు, అతని భయం, భక్తిని ఎల్లప్పడు ముందుంచుకొనుట వల్లనే నరకం నుండి విముక్తి లభించుతుంది.

కావున అతి చిన్నపాటి హదీసులో మూడు విషయాలను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వివరించుచు ఎచటనైతే అల్లాహ్ కరుణ పొందుటకు శ్రద్ధ చూపించెనో అచటనే దానిపై స్థిరముగా ఉండుటకు, మరియు ప్రాయశ్చిత్తము చేయు వైపు శ్రద్ధ కలిగించిరి. మరల దానిపై స్థిరత్వం ఏర్పరచుకొనుటకు మార్గదర్శనం చూపిరి. అంతేగాకా ఒకవేళ మానవుడు ఈ అంశాలన్నింటిని ఆచరించినచో అతని ప్రతి వచనం, కర్మ అల్లాహ్ తాలా ప్రీతిని పొందునవై యుండును. దుష్కార్యాములపై అయిష్టత, సత్కార్యాములపై అభిమానం ఏర్పడుతుంది. రమజాన్ మాసపు లాభములన్ని అతని జీవితంలో ఒదిగిపోతాయి. మరియు అతడు నరకం నుండి విముక్తి పొందును. మరియు ఇహలోకంలో, పరలోకంలో అతను దైవ ప్రీతిని పొందుతు అల్లాహ్ తాలా స్వర్గము నుండి లాభాలు పొందును.

(మిగతా భాగం రాబోవు సంచికలో చదువుము)

# జుమా ప్రసంగము

ఇన్శా అల్లాహ్ తాలా మరో మూడు నాలుగు రోజులలో రమజాన్ మాసము రాబోవుచున్నది. ప్రస్తుతం పగటి సమయం ఎక్కువగా ఉన్నందున మరియు వేసవి కాలపు వేడిమి వలన కూడ ఉపవాసములు చాలా కష్టముగానే ఉండును. అయినను ప్రతి ఆరోగ్యవంతులైన యుక్త వయస్కులపై ఉపవాస దీక్ష విధి గావింపబడినవి. కాని కొన్ని ప్రత్యేక పరిస్థితులలో ఉపవాస దీక్ష పాటించు వారికి సౌలభ్యంను అందించడం జరిగినది.

ఇస్లాం ప్రాథమిక సూత్రాలు, వాటి సమస్యలను తెలుసుకొనుట తప్పనిసరి. ఈ కాలములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అల్లాహ్ తఆలా నిర్ణయాధికారి, న్యాయాధికారిగా పంపెను. ఇస్లాం బోధనల ఆధారముగా ప్రతి విషయమును వారు పరిష్కరించవలసి యుండెను. ప్రతి సమస్యను వారు పరిష్కరించి చూపినారు. అందుకే మనము మన సమస్యల పరిష్కారము, అవగాహనను పెంచుకొనుటకు వారి బోధనలను తప్పక అనుసరించవలెను.

వివేకముగా చూసిన కూడ కన్నులతో చూసిన దానికే అంచనాలు, భ్రమలపై అధిక ప్రాధాన్యత ఉండును. కన్నులతో చూడవలెను కాని కేవలం అంచనాలు, లెక్కలపైనే ఆధారపడకూడదను విషయంను మేధస్సు కూడ అంగీకరించును. ఎందుకనగా చూసుటకే అధిక ప్రాధాన్యం గలదు. మరల ఇలా తెల్పిరి: చివరికి యురోపిన్ ప్రభుత్వాలు కూడ వీక్షించుటనే ఉత్తమముగా భావించిన పిదప వారి ఆలోచనలకు పదును పెట్టి వీక్షించుటకు కావలసిన అనేక దూరదర్శిని వంటి సాధనాలను వారు కనుగొనిరి.

ఒకవైపు సహరి భుజించుము అందులో శుభములు గలవని, ఇఫ్తార్ భుజించుము అందులో కూడ శుభములు గలవని తెలుపడమైనది. కాని అందుకు భిన్నంగా కేవలం భుజించు ఉద్దేశముతోనే ముందుకు సాగినచో అందులో శుభములు తగ్గును. అందువలనే సమతూల్యంను పాటించవలెను. ఆరోగ్యవంతమైన భోజనమునే భుజించుము కాని సమతూల్యమును పాటించుము.

కొన్ని సార్లు వ్యవసాయదారులు విత్తనాలు వేసే, నాటు పెట్టే లేదా పంట కోసే సమయములో రమజాన్ వచ్చును. కూలీ పని చేస్తేనే పూట గడిచే కూలీలు ఉపవాసముండడం కష్టతరమగును. ఇటువంటి కూలీల గురించి గల ఆదేశమేమిటని ప్రశ్న ఉత్పన్నమయ్యెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. الاعمال بالنیات వీరు తమ స్థితులను రహస్యముగా యుంచుదురు. ప్రతి వ్యక్తి నిష్టాపరత, పరిశుద్ధతతో తన స్థితిని గమనించవలెను. ఎవరైనా ఉపవాసముండినను కూలీ చేయగలిగినచో ఉపవాసముండవచ్చును. లేనిచో అతడు రోగిగా పరిగణించబడును.

రమజాన్ గురించి ఈ కొన్ని విషయములుండెను. వీటిని నేను ప్రస్తావించినాను. ధర్మబద్ధతను పాటించుచు, అల్లాహ్ ప్రీతికి ప్రాధాన్యతనిచ్చుచు రమజాన్ ఉపవాసములతో ప్రయోజనము పొందు అనుగ్రహము అల్లాహ్ తఆలా మనకు కలిగించుగాక! (ఆమీన్)

**సయ్యిద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 03 జూన్ 2016 ( 03 ఎహ్సాన్ 1395 హి.ష) తేదీన మస్జిద్ ఫజల్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِينُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

ఇన్శా అల్లాహ్ తాలా మరో మూడు నాలుగు రోజులలో రమజాన్ మాసము రాబోవుచున్నది. ప్రస్తుతం పగటి సమయం ఎక్కువగా ఉన్నందున మరియు వేసవి కాలపు వేడిమి వలన కూడ ఉపవాసములు చాలా కష్టముగానే ఉండును. అయినను ప్రతి ఆరోగ్యవంతులైన యుక్త వయస్కులపై ఉపవాస దీక్ష విధి గావింపబడినవి. కాని కొన్ని ప్రత్యేక పరిస్థితులలో ఉపవాస దీక్ష పాటించు వారికి సౌలభ్యంను అందించడం జరిగినది. అధిక తాపం గల ప్రాంత ప్రజలకు అందులో ప్రత్యేకించి ఉపవాస దీక్ష పాటించలేని శ్రామికులకు కొన్ని నిబంధనల ఆధారంగా కొంత మేరకు వెసులు బాటు కల్పించినది. అదే విధముగా కొన్ని దేశాలలో ఈ వేసవి కాలం కారణంగా సుమారు 22 నుండి 23 గంటల వరకు పగలు ఉండును. కేవలం రెండు లేదా రెండున్నర గంటలు మాత్రమే రాత్రి వేళలు ఉండును. అది కూడ రాత్రిగా లెక్కించబడదు. ఎందుకనగా అందులో కూడ కొంత వెలుగు ఉండును. అందువలనే దానిని నామ మాత్రపు రాత్రి వేళ అందురు. కావున ఆయా దేశీయ జమాఅత్‌లకు సహరి, ఇఫ్తారి కొరకు ఒక సమయంను నిర్ణయించుకుని అందుకు తగినట్లుగా ఉపవాస దీక్షను పాటించమని సూచించడం జరిగినది. అలా కాకుండా పొరుగు దేశాలను అనుసరించుచు లేదా వారి నిర్దేశిత సమయపాలను పాటించిన పక్షంలో ఆయా దేశాలలో సహరి, ఇఫ్తారిలకు అవకాశమే ఉండదు. అంతేగాక తహజ్జుద్‌ను సల్పలేము, ఇషా మరియు ఫజర్ నమాజ్‌ల వేళలను నిర్ణయించలేము. మొత్తమునకు ఆయా దేశాలవారు వారికి సూచించిన విధముగా వారి వారి సమయాన్ని నిర్దేశించుకొని ఉపవాసములు పాటించెదరు.

ఉపవాసాలను పాటించుట ఇస్లాం ప్రాథమిక సూత్రాలలో ఒకటి. కావున వాటిని పూర్తి చేయుట అనివార్యము. కొన్ని చిన్న చిన్న ప్రశ్నలు ఉపవాసముల గురించి ఉత్పన్నమగును. సహ్రీ గురించి, ఇఫ్తారీ గురించి, అనారోగ్యము గురించి అనేక ప్రశ్నలు గలవు. అల్లాహ్ తాలా అనుగ్రహంతో ప్రతి సంవత్సరం ముస్లిం సమాజంలోని అనేక వర్గాల నుండి, ఇతర ధర్మములలో నుండి కొన్ని లక్షల మంది జమాఅత్‌లో చేరుతున్నారు. ముస్లిం సమాజంలోని అనేక వర్గీయులు కొన్ని ఆదేశాలను పాటించు విషయంలో అనేక ఫిక్హీ పరిష్కారములను అనుసరిస్తున్నారు. ఆ అనుసరణలతోనే జమాఅత్‌లో ప్రవేశించడం వలన కొన్ని విషయాలు వారిని కలవరపెడుచున్నవి. కొన్ని విషయాలలో వారు వివరణలను కోరుతుంటారు. లేదా వారు కొన్ని ప్రశ్నలను అడుగుదురు. అదే విధముగా ఇతర ధర్మాల నుండి వచ్చు వారికి కొన్ని విషయాలను గూర్చి అవగాహన ఉండదు. లేదా కనీసం వారికి సాధారణ పరిజ్ఞానం కూడ ఉండదు. ప్రస్తుతం వారు ప్రాథమిక విద్య నభ్యసిస్తున్నారు. అందువలనే అలాంటి వారికి ఇస్లాం ప్రాథమిక సిద్ధాంతాలను గూర్చిన పరిజ్ఞానం తప్పక నేర్పవలసి యుండును.

ఈ కాలములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అల్లాహ్ తఆలా నిర్ణయాధికారి, న్యాయాధికారిగా పంపెను. ఇస్లాం బోధనల ఆధారముగా ప్రతి విషయమును వారు పరిష్కరించవలసి యుండెను. ప్రతి సమస్యను వారు పరిష్కరించి చూపినారు. అందుకే మనము మన సమస్యల పరిష్కారము, అవగాహనను పెంచుకొనుటకు వారి బోధనలను తప్పక అనుసరించవలెను.

ఇప్పుడు ఉపవాసముల గురించి కొన్ని ప్రశ్నలకు సమాధానములు లేదా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారికి ఉపవాసములను గుర్చి వారికి ఎలాంటి అభిప్రాయము యుండెనో మీముందు నేను ప్రస్తావించెదను.

మనము గుర్తుంచుకోవలసన విషయం ఏమిటనగా నేటి కాలంలో ఇస్లామియా ఆదేశాలను పాటించు విషయంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహస్సలాం గారి నిర్ణయములు, ఆదేశములు మన కొరకు ఫిఖ్హ్ సిద్ధాంతములు.

గుర్తుంచుకోవలసిన మొదటి విషయమేమనగా ఇస్లాంను పాటించుటకు ప్రథమ నియమము ధర్మబద్ధత. కనుక ధర్మబద్ధతను దృష్టియందుంచుకొని ఉపవాసముల విషయంలో "తమ ఉపవాసములను అల్లాహ్ తఆలా కొరకు స్వచ్ఛతతో పూర్తి చేయుమను" హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆదేశమును జ్ఞప్తియందుంచుకొనుము.

(కిషి నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 15)

ఉదాహరణకు రమజాన్ విషయంలో కొందరు పిల్లలు, పెద్దలు మనము ఉపవాసాలను మరియు పండుగా విషయంలో అహ్మదియేతరులకు భిన్నంగా ఇతర సమయాలలో ఎందుకు సల్పుచున్నామని? లేదా ఎందుకు ప్రారంభిస్తున్నామని ప్రశ్నింతురు. ఈ విషయంలో ప్రథమముగా తెల్పునది ఏమనగా వారిని విభేదించుతు చదువలెనని ఎక్కడ లేదు. అంతేగాకుండా మనము కావలెనని మన రమజాన్‌ను, పండుగను వారికి విరోధముగా ప్రారంభించడం లేదు, గత కొన్ని సంవత్సరాలలో అనేక సార్లు మనము, ఇతర ముస్లింలు ఒకే రోజున ఉపవాసాలు ప్రారంభించినట్లు, పండుగను జరుపుకున్నట్లు ఆధారములు గలవు. పాకిస్థాన్‌లో మరియు ఇతర ముస్లిం దేశాలలో ప్రభుత్వం తరుపున ఒక కమిటిని నెల వంకను చూచుటకు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఎప్పుడైతే ఆ కమిటి సాక్ష్యాధారాలను చూపుతు నెలవంక కనిపించినదని ప్రకటించునో వారి ప్రకటనలను అనుసరించి ఇతర ముస్లింలతో పాటు మన అహ్మదీయులు కూడ ఉపవాసములు పాటిస్తుంటారు. పండుగలను నిర్వహించుకొంటారు.

కాని యూరోపియన్లు నివసిస్తున్న ఈ పశ్చిమ దేశాలలో ప్రభుత్వం తరుపున నెలవంకను వీక్షించు కమిటి గాని, పండుగను జరుపుకొమ్మని ప్రకటించే కమిటిగాని నియమించబడలేదు. అందుకే నెలవంక కనిపించినట్లు పూర్తి ఆధారం లభించిన పిమ్మటే ఉపవాసములను ప్రారంభిస్తాము, పండుగులను జరుపుకొంటాము. ఒకవేళ మన అంచన పొరబడినచో, నెలవంక ముందే కనిపించినచో నెలవంకను చూసినట్లు విశ్వాసులలో వివేకవంతులైన ఇద్దరు యువకుల సాక్ష్యంను సేకరించి ముందుగానే ఉపవాసములను ప్రారంభించ వచ్చును. అంతేగాని మనము రూపొందించుకున్న ప్రణాళిక ప్రకారమే రమజాన్ మాసమును ప్రారంభించాలనే నిబంధన ఎక్కడ లేదు. కాని పూర్తిగా నెలవంక కనిపించవలెను. మరియు నెలవంకను వీక్షించుట కూడ తప్పనిసరి. అలా అని మనము నెలవంకను చూడకుండానే అహ్మదియేతరుల ప్రకటనలను విని ఉపవాసములను ప్రారంభించుట, పండుగ జరుపుకొనుట సరైన విధానం కాదు. హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయమును గూర్చి తమ రచన "సూర్మ చశ్మ ఆర్య" లో ఇలా విపులీకరించిరి. కేవలం అంచనాలను, లెక్కలను నేను ఖండించడం లేదు. ఇవి కూడ సామన్య శాస్త్రములోని ఒక భాగము. కాని నెలవంకను చూచుటయే ఉత్తమము.

హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఈ విధముగా తెల్పిరి: "అల్లాహ్ తాలా ధార్మిక ఆదేశాలను సులభం, సౌకర్యవంతముగా చేయుటకై మానువులకు సాధారణ, స్పష్టమైన మార్గంలో తెలిపినాడు. సమస్యలలో, వివాదాలలో పడవేయలేదు. ఉదా॥ ఉపవాస దీక్షలు కొనసాగించుటకు శాస్త్రవేత్తలు గ్రహాలను, నక్షత్రాలను లెక్కించి నెలవంక 29 రోజులకు కనిపించునా? లేకా 30 రోజులకు కనిపించునా అని నిర్ధారించనంత వరకు మీరు నెలవంకపై నమ్మకంను కుదుర్చుకొనరాదని ఆదేశించలేదు". అనగా గ్రహాలను, నక్షత్రాలను గూర్చిన పరిజ్ఞానం గల శాస్త్రవేత్తలు తమ అంచనా ప్రకారం తయారు చేసిన సూత్రాల ప్రకారమే మనము నడుచుకోవాలని ఎలాంటి కట్టుబాట్లు ఏర్పాట్లు చేయలేదు. అంతేగాకా వారు ముందుగా ఈ మాసము 29 రోజులది లేకా 30 రోజులది అని నిర్ధారించినచో దానిపై ఆచరిస్తు నెలవంకను చూడకపోవడం, నెలవంకపై విశ్వాసంను కల్గియుండగా పోవడమనేది తప్పుడు పద్ధతి. మరల వారు ఇలా తెల్పిరి: నెలవంకపై విశ్వాసం పెంచుకోకుమని మరియు తమ కన్నులను మూసికొని కూర్చోమని తెలుపనప్పుడు దానిని అనుసరించడం తమను తాము కష్టాలలో పడవేసుకోవడమనే అర్ధం, ఎందుకనగా అలా తెలిపినచో ఖగోళ శాస్త్రవేత్తల సిద్ధాంతాలు మానవుని మెడలో దండగా అల్లుకపోవును. మన అంచనాలు నిజమవుతున్నాయని అవసరంనకు మించి వాటిని అనుసరించినచో వాటి వలన ప్రయోజనం చేరకపోవడమే గాకా మనలను మనము కష్టాలలో తోసుకున్న వారమగుదుము. మరల వారు ఇలా తెల్పిరి: అంతేగాకా అలా అంచనాలతో రూపొందించిన ప్రణాళికలలో చాలా వరకు పొరపాట్లు ఉండును. అందువలనే ప్రజలు ఖగోళ శాస్త్రవేత్తలపై పూర్తిగా ఆధార పడకుండా సాధారణ మరియు సహజమైన పద్ధతిని అనుసరించవలెను. అనగా నక్షత్రాలు, గ్రహాలను గూర్చి అవగాహన కల్గిన శాస్త్రవేత్తలపైనే మనము ఆధార పడకూడదు. అంతేగాకా చంద్రుడు 29 రోజులకు కనిపించునా? లేకా 30 రోజులకు కనిపించునా? అని అంచానాలు వేసుకోకుండా నెలవంకను చూసి అందుకు తగినట్లుగా తదుపరి నిర్ణయాలు తీసుకోవలెను. ఏది ఏమైనను నెలవంకను తప్పకుండా చూడవలెను. ఒకవేళ నెలవంక 29 వరోజున కనిపించనిచో 30రోజుల నెలగా భావించుకోవలెను. 30వ రోజు కూడ నెలవంక కనిపించనిచో 31వ రోజు ఉండనందున తరువాతి రోజును మరో మాసంగా లెక్కించుకోవలెను. మరల వారు ఇలా తెల్పిరి: గుర్తుంచుకోవలసిన మరో విషయం ఏమిటనగా వివేకముగా చూసిన కూడ కన్నులతో చూసిన దానికే అంచనాలు, భ్రమలపై అధిక ప్రాధాన్యత ఉండును. కన్నులతో చూడవలెను కాని కేవలం అంచనాలు, లెక్కలపైనే ఆధారపడకూడదను విషయంను మేధస్సు కూడ అంగీకరించును. ఎందుకనగా చూసుటకే అధిక ప్రాధాన్యం గలదు. మరల ఇలా తెల్పిరి: చివరికి యురోపిన్ ప్రభుత్వాలు కూడ వీక్షించుటనే ఉత్తమముగా భావించిన పిదప వారి ఆలోచనలకు పదును పెట్టి వీక్షించుటకు కావలసిన అనేక దూరదర్శిని వంటి సాధనాలను వారు కనుగొనిరి. (సుర్మ చష్మ ఆరియా, రూహాని ఖజాయిన్ సంపుటి 2, పుట 192,193) అనగా యూరప్ విద్యావేత్తలు, మేధావులు, శాస్త్రవేత్తలు వీక్షించుటకే ప్రాధాన్యతను ఇచ్చినప్పుడు ఖగోళంను పరిపూర్ణంగా వీక్షించుటకు, అందుకు తగిన విజ్ఞానాన్ని పెంచుకొనుటకు దూరదర్శిని వంటి అనేక సాధనాలను కనుగొనిరి.

నేను తెల్పినట్లు కొన్ని సందర్భాలలో లెక్కించుటలో కూడ పొరపాట్లు జరుగును. హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడా ఈ విషయమునే తెల్పిరి, ఉదా॥ సహజంగా కొందరు లెక్కలను ఆధారం చేసుకొని రమజాన్ మాసము ప్రారంభించెదరు, కాని అంతకన్న ముందు రోజే నెలవంక కనిపించినట్లు, అందుకు సాక్ష్యాలు కూడ లభించినట్లు మనకు మరుసటి రోజు తెలుస్తుంది. అలాంటి సమయంలో వారి నుండి ఒక ఉపవాసం మిగిలిపోతుంది. ఇలాంటి ఒక సందర్భమును గూర్చియే హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను సియాల్‌కోట్‌కు చెందిన ఒక వ్యక్తి ఈ విధముగా ప్రశ్నించిరి. మా ప్రాంతములో నెలవంక మంగళవారం కాకుండ బుధవారం కనిపించినది. అందుకే మేమందరం గురువారం నుండి ఉపవాసదీక్షను పాటించాము. కాని వాస్తవానికి నెలవంకను ఇతర ప్రాంతాల వారందరు మంగళవారమే వీక్షించి, బుధవారం నుండి ఉపవాసదీక్షను పాటించిరి. ఈ విషయంలో మేము ఏమి చేయాలి?. అందుకు హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రమజాన్ మాసం తదుపరి మీ నుండి పూర్తి చేయవలసిన ఆ ఒక్క ఉపవాసంను పాటించి రమజాన్ మాసపు ఉపవాసములను పూర్తి చేయుమని సమాధానం ఇచ్చిరి.

(మల్ఫూజాత్ సంపుటి 9, పుట 437. ఎడిషన్ 1985, లండన్)

ఇలాంటి నిబంధనలే సహ్‌రి విషయంలో కూడ గలవు. సహ్‌రి భుజించి ఉపవాస దీక్షను కొనసాగించుట తప్పనిసరి. ఈ విధముగానే ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు కూడ ఆదేశించిరి. ఒక హదీసులో ఈ విధముగా ఉల్లేఖించడమైనది. ఉపవాస దినములలో సహ్‌రి భుజించుము. ఎందుకనగా సహ్‌రి బుజించి ఉపవాసం ఉండుటలోనే శుభములు గలవు.

(సహీ బుఖారి, కితాబు స్సౌమ్, బాబ్ బర్కాతు సహ్‌రి...హదీస్ నం.1923)

హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్వయంగా ఈ హదీస్‌పై ఆచరించిచు, తమ జమాఅత్ సభ్యులందరిని కూడ తప్పనిసరిగా సహ్‌రి భుజించవలెనని ఆదేశించేవారు. అదే విధముగా రమజాన్ మాసంలో ఖాదియాన్‌కు వచ్చె అతిథుల కొరకు తప్పకుండా పెద్ద ఎత్తున సహ్‌రి ఏర్పాట్లు చేసేవారు.

ఈ ఏర్పాట్లను గూర్చి మున్షి జఫర్ అహ్మద్ గారు తమకు ఒక లేఖ వ్రాసినట్లు హ్జ్రత్ బషీర్ అహ్మద్ (ర) గారు వ్రాసుకొనిరి. నేను ఖాదియాన్‌లోని మస్జిద్ ముబారక్‌ను అంటిపెట్టుకొని యున్న గదిలో బస చేసితిని. ఒకసారి సహ్‌రి భుజించు వేళలో హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వచ్చిరి. సహ్‌రి భుజించుటను వారు చూసి, మీరు సహ్‌రిలో కూడ పప్పు, రొట్టెలే తినుచున్నారా? అని ప్రశ్నించి. వెంటనే అతిథుల సేవకై నియమించిన వ్యక్తులను పిలిచి మిత్రులకు సహ్‌రి సమయంలో కూడ పప్పు, రొట్టెలే ఇస్తున్నారా? అని మందలించిరి. మన స్నేహితులు ప్రయాణంలో లేరు, కావున వారు ఉపవాసమును పాటించుచున్నారు. కావున ప్రతి ఒక్కరిని సహ్‌రిలో ఏమి తినుటకు ఇష్టపడుచున్నారని తెలుసుకొని వారి ఇష్టానికి అనుగుణంగా భోజనము ఏర్పాట్లు చేయమని ఆదేశించిరి. అప్పుడు ఆ వ్యక్తి మా ఇష్టానుకూలమైన వంటలను తీసుకవచ్చెను. కాని అప్పటికే నేను భుజించితిని, పైగా అజాన్ కూడ ప్రారంభమైనది. అప్పుడు హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మీరు భుజించండి ఈ రోజు అజాన్ తొందరగా ఇచ్చినారని, ఈ విషయమై ఆలోచించకుము అని హుజూర్ గారు తెల్పిరి.

(సిరతుల్ మహది సంపుటి2, భాగం 4, పుట 127.ఉల్లేఖనం సంఖ్య 1163)

హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారితో సహ్‌రి భుజించే విషయంను, నమాజ్ తహజ్జుద్ సలుపే విషయంను గూర్చి గల ఒక ఉల్లేఖనంను హ్జ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు ఇలా తెల్పిరి: డాక్టర్ మీర్ ముహమ్మద్ ఇస్మాయిల్ సాహెబ్ గారు నాతో ఇలా తెల్పిరి, 1895లో వచ్చిన రమజాన్ మాసం మొత్తంను ఖాదియాన్‌లో గడిపే అవకాశం నాకు లభించినది. నేను నెల మొత్తము హ్జ్రత్ గారి ఆధ్వర్యంలోనే నమాజ్ తహజ్జుద్ అనగా తరావీహ్ సల్పితిని. వారు వితర్ నమాజ్‌ను రాత్రి మొదటి భాగములోనే సలుపేవారు. నమాజ్ తహజ్జుద్ రెండు రకాతుల చొప్పున రాత్రి చివరి భాగంలో చదువేవారు. అందులో వారు ప్రధమ రకాతులో ఆయతుల్ కుర్సినే పఠించేవారు. అనగా "అల్లాహ్ లా ఇలాహ ఇల్లల్లాహు నుండి వహువల్ అలియ్యుల్ అజీం వరకు" రెండవ రకాతులో సూరయే ఇఖ్లాస్ చదువేవారు. అంతేగాకా రుకూలో, సజ్దాలో " యా అయ్యు యా ఖయ్యూమ్ బిరహ్మతిక అస్తఘీస్" చదువే వారు. వారు ఈ దు:ఆను ఎంత గట్టిగా చదువేవారనగా ఆ దు:ఆ పదాలు నాకు స్పష్టముగా వినిపించేవి. అంతేగాకా వారు (అ) సహ్‌రిని ఎల్లప్పుడు నమాజ్ తహజ్జుద్ తరువాతే భుజించేవారు. వారు సహ్‌రిని భుజించుటలో ఆలస్యము చేసేవారు. కొన్ని సందర్భాలలో వారు అజాన్ సమయం వరకు భుజించేవారు. మరి కొన్ని సందర్భాలలో అజాన్ పూర్తి అయ్యేవరకు వారు సహ్‌రి భుజించేవారు. ఈ భవదీయుడు అనగా మిర్జా బషీర్ అహ్మద్ తెల్పునది ఏమనగా ఎప్పటి వరకైతే తూర్పు దిశలో తెలుపుదనం కనిపించదో అప్పటి వరకు సహ్‌రిని బుజించవచ్చు. అజాన్‌తో సహ్‌రికి ఎలాంటి సంబంధము లేదు. ఎందుకనగా ఉదయపు అజాన్ వేళ కూడ తూర్పున తెలుపుదనం వచ్చినప్పుడే ప్రారంభమగును. అందువలనే చాలా వరకు జనులు సహ్‌రి సమయం కూడ అజాన్ వరకే అని భావించుకొందురు. కాని ఖాదియాన్‌లో ఉదయపు ఛాయలు కనిపించడంతోనే అజాన్ అవుతుంది. అంతేగాకా కొన్ని కొన్ని సందర్భాలలో పొరపాట్ల వలన, లేక సరిగా అర్ధం కానందున తొందరగానే అజాన్ ఇచ్చేవారు. అందువలనే అట్టి సమయాలలో హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అజాన్‌ను గూర్చి పట్టించుకోకుండా తెలుపుదనం కనిపించే వరకు సహ్‌రిని భుజించేవారు. ఈ విషయంలో నిర్ధారించబడిన అంచనాల ప్రకారము ఉదయపు ఆనవాళ్ళు కనిపించగానే సహ్‌రిని భుజించడం వీడకుండా సాధారణ ప్రజల దృష్టిలో కూడ తెలుపుదనం కనిపించిన పిమ్మటయే సహ్‌రి భుజించుటను నిలిపి వేయమని ధర్మ శాసనం ముఖ్యోద్దేశం. ఇదే "తతబయ్యను" అనే పదం యొక్క అసలైన అర్ధం. హదీసులలో కూడ ఇందుకు అనుకూలమైన ప్రస్తావన గలదు. ఆం హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపేవారు: బిలాల్ అజాన్‌ను విని సహ్‌రిని వీడకుము. ఇబ్నె మక్తూము అజాన్ వరకు సహ్‌రిని భుజించుము. ఎందుకనగా ఇబ్నె మక్తూము అంధుడు. ప్రజలు తెల్లవారినది చర్చించుకున్న తరువాతనే వారు అజాన్ ఇచ్చేవారు. లేనిచో అజాన్ ఇచ్చేవారు కాదు.

(సిరాతుల్ మహది సంపుటి 1, భాగం 2, పుట 295,296. ఉల్లేఖనం సంఖ్య 320)

గత సంవత్సరము నేను ఒక మిత్రునితో మీరు సహ్‌రి చాలా ఆలస్యంగా భుజిస్తున్నారని మందలించగా ఆ మిత్రుడు రమజాన్ తరువాత ఆ ఉపవాసంను పూర్తి చేసెను. ఒకవేళ ఆ మిత్రుడు వాస్తవంగా నిర్దేశిత సమయం కన్న ఆలస్యంగా

భుజించినచో మరల ఉపవాసం పాటించుటలో ఎలాంటి తప్పిదము లేదు. అందుకే నేడు కూడ మనము ఈ విషయములో జాగ్రత్తను పాటించవలెను. ఇచట అజాన్ వినిపించదు. కావున ఉదపయపు ఆనవాళ్ళును తప్పకుండా చూడవలెను. తెల్లవారుతున్న ఆనవాళ్ళు కనిపించు వరకు సహ్రిని భుజించవచ్చును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అతిథి మర్యాదలలో సహ్రి పై కూడ ఒక ఉదాహరణ గలదు. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు ఇలా వ్రాసిరి. డాక్టర్ రషీదుద్దీన్ గారి శ్రీమతి లజ్న ఇమాఇల్లాహ్ ఖాదియాన్ గారి మాధ్యమంతో ఇలా వ్రాసిపంపిరి. 1903లో నాలుగు రోజుల సెలవులపై రమజాన్ మాసంలో నేను మరియు డాక్టర్ గారు ఇరువురం రుడ్కీ నుండి ఖాదియాన్ వెళ్ళితిమి. ప్రయాణంలో నున్న మమ్ము చూసిన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు మీరు ఉపవాసంతో ఉన్నారా? అని ప్రశ్నించిరి. అందుకు మేము లేము అని సమాధానం ఇచ్చితిమి. ఆ తరువాత హుజూర్ గారు గులాబి గదిలో మా బసకు తగిన ఏర్పాట్లు చేసిరి. ఉదయం నుండి ఉపవాసంను పాటించెదమని డాక్టర్ గారు విన్నవించుకోగా, చాలా మంచిదని హుజూర్ గారు తెల్పిరి, మీరు ప్రయాణంలో ఉన్నారని హుజూర్ మరల గుర్తు చేసిరి. అందుకు డాక్టర్ గారు హుజూర్ కొన్ని రోజుల వరకు ఇక్కడే ఉంటాము, అందుకే ఉపవాసములు పాటించెవలెనని మనసు తాపత్రయం పడుతుందని మరల విన్నవించుకొనిరి. అలా అయినచో మేము మీకు కాశ్మీరి పరాటే వడ్డించెదమని హుజూర్ గారు తెల్పిరి. కాశ్మిరి పరాట ఎలా ఉంటుంది దేవుడా అని మేము ఆలోచనలో పడిపోతిమి. ఉదయపు వేళ మేము తహజ్జుద్, నవాఫల్ మొ॥ నమాజ్‌లను సల్పిన తరువాత సహ్రి కొరకు మాకు భోజనం పంపించిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్వయంగా మేము ఉంటున్న గులాబి రంగు గదికి వచ్చిరి. ఆ గది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి గృహము క్రిందనే ఉండెను. హజ్రత్ అబ్దుల్ కరీం(ర) గారు వారి(అ) గృహపు పై మూడవ అంతస్తులో ఉండేవారు. వారి పెద్ద శ్రీమతి గారిని అందరు మౌల్వియాని అని పిలుచుకునే వారు. వారు కాశ్మీరుకు చెందిన వారు. పరాటలు చాలా బాగా చేసేవారు. హుజూర్ (అ) గారు ఈ పరాటలను వారితోనే చేయించిరి. వేడి వేడి పరాటలు పైనుండి వచ్చెవి, ఆ పరాటలను హుజూర్ గారు మాకు వడ్డించేవారు. తృప్తిగా భుజించమనేవారు. నాకు సిగ్గువేసేది, డాక్టర్ గారు కూడ సిగ్గుపడేవారు. కాని హుజూర్ గారి ఆప్యాయత, అభిమానం వలన మా హృదయాలు అణువణువు కంపించిపోయేవి. ఇంతలోనే అజాన్ ప్రారంభించగా హుజూర్ గారు ఇంకా సమయం ఉన్నది, మీరు ఆరాగించండి అని తెలిపిరి. మరల వారు ఇలా తెల్పిరి: అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా తెల్పినాడు. "కులూ వష్‌రబూ హత్తా యతబయ్యన లకుముల్ ఖైతుల్ అబ్‌యజు మినల్ ఖైతిల్ అస్‌వది మినల్ ఫజ్‌రి" (అల్ బఖరహ్:188) ఈ ఆదేశంను ప్రజలు ఆచరించడం లేదు. మీరు ఆరగించండి, ఈ రోజు అజాన్ త్వరగా ఇవ్వడం జరిగినది. మరల ఆ మహిళ ఇట్లనిరి: మేము ఆరగించుచున్నంత వరకు హుజూర్ (అ) నిలబడి యుండేవారు లేదా అటు ఇటు పచార్లు చేసేవారు. హుజూర్ మీరు ఆసీనులు కండి, మా పని మనిషితో లేదా నా శ్రీమతితో నేను పరాటలు చేయించు కొందునని డాక్టర్ గారు ఎన్ని సార్లు వేడుకున్నను హుజూర్ గారు అంగీకరించలేదు. పైగా మా కోసం అతిథి మర్యాదులు చేస్తూ ఉండేవారు. ఆ భోజనంలో కూరతో పాటు, పాలు సోయాబీన్ మొ॥ ఉండేవి.

(సిరాతుల్ మహది సంపుటి2, భాగం 5, పుట 202,203 ఉల్లేఖనం 1320)

మొత్తమునకు భోజనం చాలా రుచికరంగా ఉన్నను, అందులో కూడ సమతూల్యంను పాటించవలెను. ఉపవాసం ఉండాలనుకునే వారికి మేము ఉపవాసం ఉండాలి, ఉపవాసం ఉన్నాము అనే భావన కలుగాలి. ఈ విషయమును గూర్చి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఉపదేశముల ఆధారంగా ఈ విధముగా తెలియ జేసిరి. అల్లాహ్ తఆలా - يريد الله بكم اليسر ولا يريد بكم العسر అనెను. అనగా మీరు విశ్వసించిన తరువాత కూడ మీరు కష్టములలో జీవించుటను మేము భరించలేము. మీ కష్టములు దూరము చేయవలెననే ఉద్దేశముతోనే మేము ఉపవాసములను విధిగావించితిమని అల్లాహ్ తఆలా తెలిపెను. ఈ అంశము ఒక విశ్వాసిని పటిష్ఠ విశ్వాసిగా మార్చును. మీ కొరకు సులభమును కోరడమైనది గాని కష్టమును కాదను అంశమును అధికంగా గుర్తుంచుకోవలెను. దీనిని వివరించడమైనది. ఉపవాసములో ఆకలితో యుండుట లేదా ధర్మము కొరకు త్యాగములు చేయుట మానవునికి హానికరము తలపెట్టకుండా లాభదాయకమునే చేకూర్చునను విషయంను గుర్తుంచుకోవలెను. రమజాన్‌లో మానవుడు ఆకలితో యున్నాడని భావించు వ్యక్తి ఖుర్‌ఆన్‌ను తిరస్కరించిన వాడగును. ఎందుకనగా మీరు ఆకలితో యున్నారనే మీ ఆకలని తీర్చుటకు మేము రమజాన్ మాసమును నిర్ణయించి మీ కోసం భోజన ఏర్పాట్లు చేసినామని అల్లాహ్ తఆలా తెలిపెను. అల్లాహ్ తఆలా తినుపించునదే ఆహారమని తెలిసినది. వాస్తవ జీవితము ఆ అహారము వలనే లభించును. అలా కానిచో ఇతర ఆహారములన్నియు ఆహారము కాకుండా రాళ్లుగా మారును. దానిని భుజించువారు మరణింతురు. తాను తినే ప్రతి ముద్ద ఏ ఆదేశానుసారం తినుచున్నామోనని ప్రతి విశ్వాసి గమనించవలెను. అది అల్లాహ్ తఆలా ప్రీతి కొరకైనచో అది ఆహారమే. కాని అది కేవలం తమ ప్రీతి కొరకైనచో అది ఆహారము కాదు.

కనుక అల్లాహ్ తఆలా ఆదేశంతో సహ్రి భుజించినచో రుచికరమైన సహ్రి భుజించినను అల్లాహ్ తఆలా కొరకు భుజించి నట్లగును. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపినట్లు అందులో శుభములుండును . కాని కడుపు నింపుకోదలచినచో, రుచికరమైన ఆహారము భుజించదలచినచో ఆనందము పొంద దలచినచో అది తమ ప్రీతి కనుగున మైనదగును. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర) ఈ విషయమును మరి కొంచం వివరంగా వివరించుచు ఈ విధముగా తెల్పిరి: దేవుని ప్రీతి కొరకు ధరించు దుస్తులే అసలైన దుస్తువులగును. అలా కాకుండా కేవలం తమ ప్రీతి కోసం దుస్తులు ధరించినచో అవి వారిని నగ్నం చేయును తప్ప వారి శరీరానికి అందమును చేకూర్చవు. చూడండి ఎంత సూక్ష్మాంశమును తెలుపడమైనదో. మీరు అల్లాహ్ తాలా కొరకు కష్టాలను, బాధలను చవిచూడనంత వరకు మీకు సుఖములు చేకూరవు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా రమజాన్ మాసం మానవులను అధిక శక్తివంతులుగా చేయుననే భావన కల్గిన వారి ఆలోచనలన్నియు ఖండించబడినవి. రమజాన్ మాసంలో బరువు తగ్గుటకు బదులు బరువు పెరుగువారు అనేకులు గలరు. హుజూర్ అలైహిస్సలాం ఇలా తెలిపేవారు. కొందరికి రమజాన్ మాసం గుర్రమునకు దాణా పెట్టినట్లు ఉండును. అనగా గోదుమలు, జొన్నలు రెండిటిని కలిపి బలిష్ఠమైన దాణా తయారు చేయడమవుతుంది. ఈ మాసంలో అలాంటి వారు అధికంగా నెయ్యి, స్వీట్లు, నేతి వంటలు మొ॥నవి అధికంగా ఆరగించెదరు. తద్వారా వారు బలిష్టమైన దాణా తిన్న తరువాత గుర్రము ఏవిధముగా పొగరును చూపును అదే విధముగా రమజాన్ మాసం తరువాత నేతి వంటలు తినువారు బరువు పెరిగి పోవుదురు. ఈ తినుభండారాలే మానవున్ని రమజాన్ మాసపు శుభముల నుండి దూరం చేయును.

(సేకరణ: తఫ్సీరే కభీర్ సంపుటి2, పుట 395,396)

ఎందుకనగా ఒకవైపు సహ్రి భుజించుము అందులో శుభములు గలవని, ఇఫ్తార్ భుజించుము అందులో కూడ శుభములు గలవని తెలుపడమైని. కాని అందుకు భిన్నంగా కేవలం భుజించు ఉద్దేశముతోనే ముందుకు సాగినచో అందులో శుభములు తగ్గును. అందువలనే సమతూల్యంను పాటించవలెను. ఆరోగ్యవంతమైన భోజనమునే భుజించుము కాని సమతూల్యమును పాటించుము.

ప్రయాణము, అనారోగ్యములో ఉపవాసము భావ్యము కాదు. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఒక చోట ఇట్లనిరి. నాకిప్పటికి ఈ విషయము గుర్తున్నది. నేటి ఖిలాఫత్ బైఅత్ చేయని వారికి నాయకులుగా యున్న మిర్జా యాకూబ్ బేగ్ గారు ఒక సారి ప్రయాణము చేసి అసర్ సమయంలో హుజూర్ గారి సన్నిధికి వచ్చిరి. ఆ విషయమును తెలుసుకున్న హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపవాసమును వీడమని, ప్రయాణములో ఉపవాసము భావ్యము కాదని బలవంతము చేసిరి. ఇదే విధముగా ఒక సారి రోగుల ప్రస్తావన రాగా ఇట్లనిరి. సౌలభ్యముతో లబ్ది పొందవలెనని మా అభిప్రాయము. ధర్మము కఠినత్వమును కాక సౌలభ్యమును కల్పించును. ప్రయాణికుడు, రోగి ఉపవాసము యుండగలిగినచో ఉపవాసముండ వచ్చునని అనే వారిని మేము సరియైన వారిగా భావించమని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు తెలిపిరి. ఈ విషయం పటిష్ఠతకై హజ్రత్ ప్రథమ ఖలీఫా (ర) గారు మోహియొద్దిన్ ఇబ్నే అరబి గారి వాక్యములను ప్రస్తావించిరి. ప్రయాణంలో, అనారోగ్యములో ఉన్నవారు ఉపవాసమును పాటించువారిని వారు సమర్ధించేవారు కాదు. వారి దృష్టిలో ఎవరైన అట్టి పరిస్థితులలో ఉపవాసము కొనసాగించినను వారు మరల ఉపవాసమును పాటించవలసి యుండును. ఈ విషయమును వినిన పిదప హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మా అభిమతం కూడ ఇదేనని తెల్పిరి.

(ఖుత్బాతే మహమూద్ సంపుటి 13, పుట 37)

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర) మరొక సందర్భములో ఇలా తెల్పిరి: ఒకసారి నేను ప్రసంగిస్తున్న సమయంలో ఒక వ్యక్తి ప్రయాణికులు, అనారోగ్యులు రమజాన్ మాసంలో ఉపవాస దీక్షను పాటించినచో వారిని చట్ట దిక్కరులుగా భావించబడునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక ఆదేశమును జారిచేసినారు, కాని మీరు మాత్రం జల్సా సాలానలో పాల్గొను వారు ఖాదియాన్‌కు చేరుకున్న పిదప ఉపవాసంను పాటించవచ్చునని, పాటించని వారు తరువాతి దినములలో పాటించవచ్చును ఎవరికి ఎలాంటి అభ్యంతరము ఉండదని అల్‌ఫజల్‌లో ఒక ప్రకటణను ప్రకటించిరి ఎందుకని నన్ను ప్రశ్నించెను. ఆ రోజులలో జల్సా సాలనా సమయంలోనే రమజాన్ మాసం వచ్చినది, అందువలనే రమజాన్ మాసంలోనే జల్సాను నిర్వహించడం జరిగినది. ఈ సమయంలో ఉపవాసమును పాటించాలనుకున్న వారందరు ఉపవాసమును కూడ పాటించినారు. ఇందుకు సమాధానము నిస్తు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర) ఇలా తెల్పిరి: ప్రథమముగా గుర్తుంచుకోవలసినది ఏమనగా అల్‌ఫజల్‌లో నా ఏ ఫత్వా ప్రచురితం కాలేదు. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఒక పత్వా నా ఉల్లేఖనంతో ప్రచురించ బడినది. వాస్తవమేమనగా నా ఖిలాఫత్ ఆరంభ సమయంలో ప్రయాణంలో ఉన్నవారు ఉపవాసమును పాటించకూడదని నేను ఆదేశించితిని. అందుకు గల కారణం ఏమనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రయాణంలో ఉపవాసం పాటించకూడదని ఆదేశించిరి. ఒక సంధర్భములో మిర్జా అయ్యూబ్ బేగ్ రమజాన్ మాసంలో ఉపవాసం ఉంటు అసర్ నమాజ్ సమయము వరకు ఖాదియాన్‌కు ప్రయాణం చేస్తు వచ్చిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రయాణంలో ఉపవాసం ఉండకూడదని వారితో ఉపవాసంను విరమింపజేసిరి. నేను ముందుగా తెల్పినట్లు ఈ అంశంపై చాలా పెద్ద చర్చయే కొనసాగింది. హజ్రత్ ప్రథమ ఖలీఫా గారు ఈ విషయంలో ఇతరులకు ఎలాంటి తప్పుడు సంకేతం చేరయనీయకూడదని వారు ఇబ్నే అరబి వాక్యమును ప్రస్తావించిరి. ఆ వాక్యమును కూడ నేను ఇప్పుడే మీ ముందు వినిపించాను. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర) ఇలా తెలిపిరి, ఆ సంఘటణ నాపై ఎంత ప్రభావంను

చూపినదనగా ప్రయాణంలో ఉపవాసం ఉండుటను నేను ఖండించితిని. అనుకోకుండ ఒక సారి మౌల్వి అబ్దుల్లాహ్ సన్నూరి గారు రమజాన్ మాసంలో ఉపవాసములు ఉండుటకు ఖాదియాన్‌కు వచ్చిరి. ఒక రోజు వారు మీరు ఇతర ప్రాంతాల నుండి ఖాదియాన్‌కు వచ్చినవారిని ఉపవాసములు పాటించకూడదని ఆదేశించినట్లు తెలసినదని నాతో ముచ్చటించి, వారి ఒక ఉల్లేఖనంను ప్రస్తావించిరి. ఒక వ్యక్తి రమజాన్ మాసంలో ఖాదియాన్‌కు వచ్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిని ఉపవాస దీక్షను కొనసాగించవచ్చునా? లేదా? అని ప్రశ్నించిరి. ప్రయాణికులు ఖాదియాన్‌కు చేరుకొని ఉపవాసములు పాటించేవారనే రెండు సంఘటణలను ఇంతకు ముందే ప్రస్తావించితిని. అందుకు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మీరు ఉపవాసంను పాటించవచ్చును. ఎందుకనగా ఖాదియాన్ అహ్మదీయులందరికి రెండవ మాతృభూమి అని తెల్పిరి. మౌల్వి అబ్దుల్లాహ్ సన్నూరి గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఆస్థానికులే అయినను కేవలం వారి ఒక్కరి ఉల్లేఖనంతో నేను ఏకీభవించ లేకుంటిని. అందుకే ఇతరుల నుండి ఈ అంశంపై ఆధారాలను ప్రోగు చేయగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఖాదియాన్‌కు వచ్చేవారికి ఉపవాసాలు ఉండుటకు అనుమతి నిచ్చేవారని, కాని ఖాదియాన్‌కు ప్రయాణం ప్రారంభించిన రోజు మరియు ఖాదియాన్ నుండి తిరిగి ప్రయాణం చేయు రోజున ఉపవాసం ఉండుటకు అనుమతి నిచ్చేవారు కాదని తెలిసినది. అందువలనే నేను నా మొదటి అభిప్రాయంను మార్చుకున్నాను. మరొకమారు రమజాన్ మాసంలో జల్సా సాలానా వచ్చియుండెను. ఆ సమయంలో జల్సాలో పాల్గొను వారు ఉపవాసములు ఉండవలెనా? లేదా? అని ప్రశ్నించిరి. అందుకు సమాధానంగా ఒక వ్యక్తి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కాలంలో కూడ ఒకసారి జల్సా వచ్చినప్పుడు మేము స్వయంగా అతిథులకు సహ్‌రి వడ్డించే వారమని తెలిపెను. అందువలనే నేను కూడ ఖాదియాన్ జల్సాకు వచ్చేవారిని కూడ ఇక్కడికి చేరుకోగానే ఉపవాసములు పాటించవచ్చునని పేర్కొంటిని. ఈ అనుమతి కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఆదేశాను సారమే ఇవ్వడమైనది. పూర్వంలో పండితులు ప్రయాణంలో కూడ ఉపవాసంను పాటించవచ్చునని ప్రోత్సహించేవారు. నేటి ప్రయాణాలను అహ్మదీయేతర పండితులు ప్రయాణంగానే భావించరు. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ప్రయాణంలో ఉపవాసంను పాటించుటకు అనుమతి నిచ్చేవారు కాదు. మరల వారే ఖాదియాన్ చేరుకున్న ప్రయాణికులు ఉపవాసంను పాటించవచ్చునని అనుమతి కూడ నిచ్చిరి. కావున మనము కేవలం వారి ఒక ఆదేశాన్ని మాత్రమే పరిగణములోకి తీసుకొని మరో ఆదేశాన్ని వీడకూడదు. ఇలా అయినచో పఠాన్‌ల మాదిరిగానే మన వ్యవహారము కూడ ఉండును. పఠాన్‌లు ఫిఖ్‌హ ఆదేశాలను తూచ తప్పకుండా ఆచరించేవారని అందరు అంటూ ఉంటారు. ఒక పఠాన్ విద్యార్థి ఖుదూరి అనే ఫిఖ్‌హ లో అటు ఇటు అధికంగా కదిలినచో నమాజ్‌కు భంగం కలుగునని చదివెను. మరల ఆ విద్యార్థి ఒక హదీస్ గ్రంథములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహివసల్లం గారు ఒక సారి నమాజ్‌లో అటు ఇటు కదిలెను అని కూడ చదివెను. అప్పుడు ఆ పఠాన్ ఖుదూరిలో అటుఇటు కదిలినచో నమాజ్‌కు భంగం కలుగునని ఉన్నందున రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి నమాజ్ పూర్తి కాలేదని, దానికి భంగం కల్గినదని భావించుకోసాగెను. ఈ పఠాన్ మరియు ఇలా ఖుదూరిని బోధించిన ఇతర పండతులందరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనే పరీక్షిస్తున్నారని అర్థం. కావున హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర) ఇట్లనిరి. ప్రయాణంలో ఉపవాసంను పాటించకూడదని ఆదేశించిన మహానుభావుడే అహ్మదీయులందరి రెండవ మాతృభూమి ఖాదియాన్ అని, ఇచటకు వచ్చినవారు ఉపవాసం పాటించవచ్చునని పేర్కొనడం జరిగినది. కావున మొత్తమునకు అందుకు తగిన కారణములు అనేకంగా నున్నను ఉపవాసం పాటించుట వారి ఆదేశాను గుణంగానే జరుగుతుంది.

(అల్ ఫజల్ 4 జనవరి,1934 పుట 3,4 సంపుటి 21, సంఖ్య80)

విడిది చేసినప్పుడు ఉపవాసముల గురించి హజ్రత్ సయ్యద్ ముహమ్మద్ సర్వర్ షాహ్ గారిట్లు తెలిపిరి. ఉపవాసముల గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఎవరైనా ఒక చోట మూడు రోజుల కంటే ఎక్కువ విడిది చేయుచున్నచో ఉపవాసములు ఉండవలెను. 3 రోజుల కంటే తక్కువ యుండదలచినచో ఉపవాసములు వుండకూడదు. ఖాదియాన్‌లో తక్కువ రోజులు యుండదలచినను ఉపవాసములు యున్నచో తరువాత ఉపవాసములు వుండవలసిన అవసరం లేదు.

(ఫతావా హజ్రత్ సయ్యద్ సర్వర్‌షా గారు రిజిష్టర్ నం 5, దారుల్ ఇఫ్తా రబ్వా ఆధారం ఫిఖ్‌హ తుల్ మసీహ్ పుట 208, బాబ్ రమజాన్, ఉపవాసం)

ఎందుకనగా ఖాదియాన్ రెండవ స్వస్థలము. ఇందులో 3 రోజుల కంటే తక్కువ సమయమున్నను ఉపవాసముండ దలచినచో యుండవచ్చును. కాని మిగతా ప్రాంతములలో 3 రోజుల కంటే ఎక్కువ యుండదలచినచో మాత్రమే ఉపవాసములు ఉండవలెను.

ప్రయాణికుడు, రోగి ఉపవాసము ఉండకూడదు. దీనిని గూర్చిన ఒక ఉల్లేఖనం కూడ గలదు. లాహోర్ నుండి చట్టూ గారు మరికొందరు మిత్రులు వచ్చారని తెలుసుకొని హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ ఔనత్వంను ప్రదర్శించుటకు బయటకు వచ్చిరి. వచ్చిన మిత్రులను కలసి పలుకరించ వచ్చునని, మరియు సాయంత్రం కాలపు కాలినడక కూడ నడవవచ్చుననే ఉద్దేశముతోనే వారు (అ) బయటకు వచ్చిరి. కాని ఈ విషయం అందరికి తెలిసిపోయినది. అందువలనే అనేకులు చిన్న మస్జిద్‌లో వేచి ఉండసాగిరి. అనగా మస్జిద్ ముబారక్‌లో. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ గదిలో నుండి బయటకు రావడంతోనే యువకులందరు తుమ్మెదల వలే హుజూర్ గారిని చుట్టు ముట్టిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం షేక్ చట్టూ గారిని పలకరించుతు మీరు ఎలా ఉన్నారు? కుశలమేనా? అని సాంప్రధాయ పద్ధతిలో సలాంలు తెలుపుకున్న తరువాత అడిగిరి. అందుకు షేక్ చట్టూ గారు దేవునికి కృతజ్ఞతలు, క్షేమంగానే యున్నాని సమాధానం ఇచ్చిరి, హజ్రత్ (అ) హకీం ముహమ్మద్ హుసేన్ గారిని ప్రత్యేకించి వీరికి ఎలాంటి లోటు రాకుండా చూసుకోవడం, అంతేగాకా వారి విడిది మరియు అన్నపానీయాల ఏర్పాటు చేయడం కూడ మీ భాధ్యతయే, మీకు ఏమి కావలెనన్నను నిస్సంకోచంగా నన్ను అడుగుము, మరియు మియాం నజ్ముద్దీన్‌ను వారికి ఇష్టమైన వంటకాలు ఏమిటో తెలుసుకొని సిద్ధము చేయమని చెప్పుమని కూడ ఆదేశించిరి. అందుకు హకీం గారు చాలా మంచిది, ఇన్షా అల్లాహ్ ఎలాంటి లోటు రాకుండా చూసుకుంటానని సమాధానం నిచ్చిరి. మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతిథులతో మీరు ఉపవాసంను పాటించలేదు కదా? అని ప్రశ్నించగా వారు మేము ఉపవాసంను పాటించుచున్నామని తెల్పిరి. వారు అహ్మదియేతరులు. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పవిత్ర ఖుర్‌ఆన్ సౌలభ్యముల నుండి ప్రయోజనం పొందవలెను. అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ప్రాయాణికులను, అనారోగ్యులను తరువాతి దినములలో ఉపవాసంను పూరించుమని ఆదేశించెను. కావున ఆ ఆదేశాలను కూడ తప్పకుండా పాటించవలెనని హితోపదేశం చేసిరి. మరల వారు ఇలా తెల్పిరి: ప్రయాణంలో, అనారోగ్యములో ఉపవాసమును కొనసాగించినచో అది తప్పు, పాపము అగుననే అభిమతం ప్రముఖులందరిదని నేను ఒక చోట చదువినాను. ఎందుకనగా కేవలం అల్లాహ్ తాలా ప్రీతియే మన ధ్యేయం కావలెను గాని మన ఇష్టమునే ధ్యేయంగా మార్చుకోకూడదు. అల్లాహ్ తాలా ప్రీతి కేవలం అతనికి విధేయత తెలుపుటలోనే గలదు. ఇచ్చిన ఆదేశాన్ని తప్పక పాటించవలెను. అంతేగాని తమ వైపు నుండి ఎలాంటి అనుబంధములను పెంచకూడదు. అతను కేవలం “మన్ కానా మిన్‌కుం మరీజన్ అవ్ అలా సఫరిన్ ఫ ఇద్దతున్ మిన్ అయ్యామిన్ ఉఖర్” అని ఆదేశించడమైనది. ఇంత దూరపు ప్రయాణం, ఇలాంటి జబ్బు అని ఎక్కడ ఎలాంటి నిబంధనలను నిర్ధారించలేదు. నేను ప్రయాణంలో మరియు అనారోగ్య సమయంలో ఉపవాసమును పాటించను. అందుకే నేడు కూడ నా ఆరోగ్యము సరిగా లేనందున నేను ఉపవాసమును పాటించలేదు. పచార్లు చేయడం వలన ఆరోగ్యము కొంచం కుదుట పడును. అందువలనే నేను పచార్లు చేయుటకు బయటకు వెళ్ళుతుంటాను. మీరు కూడ వచ్చెదరా? అని అతిథులను కూడా అడిగిరి. అందుకు చట్టూ గారు నేను రాలెను మీరు వెళ్ళిరండి అని సమాధానం ఇచ్చిరి. అంతేగాకా ఈ ఆదేశము ఉన్నది కాని ప్రయాణంలో ఎలాంటి ఇబ్బందులు లేనప్పుడు ఉపవాసంను పాటంచుటలో తప్పుఏమిటి? అని మరల ప్రశ్నించెను. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు సమాధానం నిచ్చిరి. ఇది కేవలం మీ ఆలోచన మాత్రమే. కాని పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఇబ్బందులు ఉన్నచో, లేకున్నచో అనే పదాలు ఎక్కడ వాడబడలేదు. ఇప్పుడు మీరు వృద్ధాప్యంలో ఉన్నారు. జీవితంలో ఎప్పుడు ఏమి జరుగుతుందో ఎవరికి తెలియదు. కావున మానవుడు అల్లాహ్ ప్రీతి లభించు మార్గమునే అవలంభించవలెను. తద్వారా అతనికి సౌభాగ్యమైన వంతేన (సిరాతే ముస్తకీమ్) లభించును. అందుకు బాబా గారు ఇట్లనిరి, మీ నుండి ప్రయోజనం పొందుటకే మేము మీ సన్నిధికి వచ్చితిమి, ఒకవేళ మీరు చూపిన మార్గమే స్వచ్ఛమైనదే అయినచో పొరపాటున కూడ మేము మూర్ఖత్వపు మరణంను పొందకూడదు. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మీరు ఉత్తమము పలికితిరి. మీరు విశ్రాంతి తీసుకొండి నేను కొంత దూరం పచార్లు చేసి వచ్చెదనని తెల్పిరి.

(సేకరణ అల్ హకం 31 జనవరి 1907 పుట 14 సంపుటి 11, సంఖ్య4)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సమావేశములో అనారోగ్యుల, ప్రయాణికుల ప్రస్తావన వచ్చెను. హజ్రత్ మౌల్వీ నూరుద్దీన్ గారు షేఖ్ ఇబ్నె అరబి గారి ఈ వాక్యమును వినిపించిరి. రోగి, ప్రయాణికుడు రమజాన్ మాసంలో ఉపవాసముండినను స్వస్థత కలిగిన తరువాత కూడ మరల ఉపవాసము విధిగా యుండవలెను. ఎందుకనగా అల్లాహ్ తఆలా స్పష్టమైన ఆదేశమిట్లు గలదు.

فمن كان منكم مريضا او على سفر فعدة من ايام أخر - (అల్ బఖరహ్: 185) అనగా మీలో ఎవరైనా అనారోగ్యము లేదా ప్రయాణములో యున్నచో రమజాన్ తరువాతి దినములలో ఉపవాసము యుండవలెను. ప్రయాణికులు, అనారోగ్యులు తమ ఇష్టాను సారంను, తమ పట్టువిడుపును పూర్తి చేసుకొనుటకు రమజాన్ మాసంలోనే ఉపవాసములు ఉన్నచో తరువాతి దినములలో ఉపవాసములు ఉండవలసిన అవసరం లేదని అల్లాహ్ తాలా ఎక్కడ చెప్పలేదు. అతడు తరువాత ఉపవాసముండ వలెనని దేవుని స్పష్టమైన ఆదేశము గలదు. మధ్యలోని ఉపవాసములు అతడు యుండినచో ఇది అదనపు విషయము. అతని హృదయ కోరిక. కాని దీనితో తరువాత యుండవలెననే అల్లాహ్ తఆలా ఆదేశమును విస్మరించరాదు. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. రోగి, ప్రయాణికుడైన స్థితిలో ఉపవాసముండు వ్యక్తి అల్లాహ్ తఆలా స్పష్టమైన ఆదేశము పట్ల అవిధేయత వహించు వాడగును. రోగి, ప్రయాణికుడు ఉపవాసముండ కూడదని అల్లాహ్ తఆలా స్పష్టముగా ఆదేశించెను. వ్యాధి నుండి స్వస్థత పొందిన తరువాత, ప్రయాణము ముగిసిన తరువాత ఉపవాసముండవలెను. దేవుని ఈ ఆదేశమును పాటించవలెను. ఎందుకనగా మోక్షము అనుగ్రహముతో కలుగును. తన కర్మల శక్తితో ఎవరు మోక్షము పొందలేరు. వ్యాది సాధారణమైనదా? అసాధారణమైనదా?

ప్రయాణము చిన్నదా? పెద్దదా? అని దేవుడు ప్రస్తావించలేదు. ఇదొక సాధారణ ఆదేశము, కనుక పాటించవలెను. రోగి, ప్రయాణికుడు ఉపవాసముండినచో అవిధేయత నిర్ణయము వెలువడును.

(మల్ఫూజాత్ సంపుటి9, పుట 430,431, ఎడిషన్ 1985, లండన్)

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారిట్లు వ్రాసిరి. మియాఁ అబ్దుల్లాహ్ సన్నూరి గారి కుమారుడు మియాఁ రహ్మతుల్లాహ్ గారు ఇలా తెల్పిరి: ఒకసారి రమజాన్ మాసంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం లుధ్యానకు వచ్చిరి, మేము కూడ గౌసుగడ్ నుండి ఉపవాసంతో లుధ్యానకు చేరుకుంటిమి, హుజూర్ గారు మా తండ్రి ద్వారా లేదా మరొకరి ద్వారా నాకు సరిగా గుర్తుకు లేదు కాని గౌసుగడ్ నుండి వచ్చిన వారందరు ఉపవాసంతో ఉన్నారని తెలుసుకున్నారు. ఈ విషయమై హుజూర్ గారు మియాఁ అబ్దుల్లాహ్, ఉపవాసంను పాటించుము అని అల్లాహ్ తాలా ఆదేశము ఉన్నట్లే ప్రయాణంలో ఉపవాసం ఉండకూడదనే ఆదేశం కూడ గలదు. కావున మీరందరు ఇఫ్తారు తినండి, అని ఆదేశించగా అందరు ఉపవాసమును విరమించుకొనిరి. ఇది నమాజ్ జోహర్ సమయంలో జరిగిన సంఘటన.

(సీరతుల్ మహది సంపుటి 2, భాగం 4, పుట 125, ఉల్లేఖనం 1159)

మరల హజ్రత్ సాహిబ్జాద మిర్జా బషీర్ అహ్మద్ గారిట్లు వ్రాసిరి. మియాఁ అబ్దుల్లాహ్ సన్నూరి గారిట్లు తెల్పిరి: ఆరంభపు కాలంలోని సంఘటన ఇది. ఒకసారి రమజాన్ మాసంలో ఒక అతిథి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వద్దకు వచ్చిరి. అతడు చేరుకున్న సమయంను చూసినచో పొద్దు క్రుంగినది, బహుశా అసర్ నమాజ్ సమయం. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతనిని ఉపవాసమును విరమించుకొమ్మని ఆదేశించిరి. అందుకు అతడు కొద్ది సమయమే ఉన్నది కదా ఇప్పుడు విరమించినచో ఏం లాభమనెను. వెంటనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మీరు మీ బలంతో అల్లాహ్‌ను సంతృప్తి పర్చాలని చూస్తున్నారు కాని అల్లాహ్ మీ బలంతో గాకా మీరు చూపించే విధేయతతో సంతృప్తి చెందునని తెలిపెను. ప్రయాణికులు ఉపవాసంను పాటించకూడదని అల్లాహ్ తాలా ఆదేశించినప్పుడు పాటించకూడదనెను. అందుకు ఆ వ్యక్తి వెంటనే ఉపవాసంను విరమించుకొనెను.

(సిరాతుల్ మహది సంపుటి1, పుట 97 సంఖ్య 117)

అదే విధముగా హజ్రత్ మున్షి జఫర్ అహ్మద్ కపూర్తల గారు ఇట్లు వ్రాసిరి, ఒకసారి నేను, హజ్రత్ మున్షి అరోడే ఖాన్ గారు, హజ్రత్ ఖాన్ ముహమ్మద్ ఖాన్ గారు అందరం కలసి లుధ్యానలో హుజూర్ అలైహిస్సలాం గారి సన్నిధిలో ఉపస్థితులైనాము. రమజాన్ మాసమైనందున నేను ఉపవాసంను పాటించినాను, కాని నా మిత్రులు ఉపవాసంను పాటించలేదు. మేము హుజూర్ (అ) గారి సన్నిధిలో చేరుకునే వరకు సూర్యుడు అస్తమించడానికి సిద్ధముగా నున్నాడు. ఇంతలోనే ఒకరు జఫర్ అహ్మద్ ఉపవాసంను పాటించుచున్నాడని హుజూర్ గారికి తెలిపిరి. వెంటనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ గృహములోకి వెళ్ళి పానీయమును తీసుకవచ్చి ప్రయాణంలో ఉపవాసం ఉండకూడదు, కావున ఉపవాసంను విరమించుమని గ్లాసును ఇచ్చిరి. నేను వెంటనే వారి ఆదేశమును శిరసా వహించాను, ఆ తరువాత కొద్ది రోజుల వరకు మేము అక్కడే ఉండాలని నిశ్చయించుకుంటిమి కావున తదుపరి దినము నుండి ఉపవాసములను కొనసాగించితిమి. ఇఫ్తార్ సమయంలో హుజూర్ గారు స్వయంగా మూడు గ్లాసులను ఒక పెద్ద పళ్ళంలో తీసుకవచ్చేవారు. మేము ఉవాసంను విడిచేవారము. ఎందుకనగా ఆ తరువాతి దినములలో వారు అక్కడే ఉన్నారు కావున వారు ఉపవాసములను పాటించిరి. ఆ రోజులలోనే ఒక రోజు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక ట్రేలో మూడు గ్లాసులలో పానీయాలను తీసుక రాగా మేము ఉపవాసములు విడిచేవారము. ఒక రోజు నేను హుజూర్ మున్షి అరోడే ఖాన్ గారికి ఒక గ్లాస్ పానీయం ఎలా సరిపోతుంది. వీరు రోజంతయు ఉపవాసము పాటిస్తున్నారు. ఈ ఒక్కొక్క గ్లాసు పానీయంతో వారు ఎలా దాహం తీర్చుకునేది అని నేను విన్నవించుకొంటిని. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చిరునవ్వు చిందిస్తూ వెంటనే లోనికి వెళ్ళి ఒక పెద్ద చెంబూ పానీయంను తీసుక వచ్చి మున్షి గారికి ఇచ్చిరి. మున్షి గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి హస్తములతో ఇచ్చిన పానీయంను పూర్తిగా సేవించవలెననే ఆలోచనతో ఆ చెంబూ పానీయం మొత్తమును త్రాగెను. ( అస్‌హాబే అహ్మద్ సంపుటి 4, పుట 224. నూతన ఎడిషన్ ఉల్లేకులు హజ్రత్ మున్షి జఫర్ అహ్మద్ గారు) హుజూర్ మరల ఒక పాత్ర నిండా తీసుక వచ్చిరి, దానిని కూడ మున్షి గారు సేవించిరి.

హజ్రత్ సాహిబ్జాద మిర్జా బషీర్ అహ్మద్ గారిట్లు వ్రాసిరి. డా॥ మీర్ ముహమ్మద్ ఇస్మాయీల్ గారిట్లనిరి. ఒక సారి లుధ్యానాలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రమజాన్ మాసంలో ఉపవాసముండిరి. గుండె నొప్పి మొదలయ్యెను. ఒక్కసారిగా కాళ్ళు చేతులు చల్లబడి పోయెను. అప్పుడు సూర్యాస్తమయ సమయం అతి సమీపంలోనే యుండెను. కాని వారు తక్షణమే ఉపవాస దీక్ష విడిచిపెట్టిరి. శాసనములో సులభమైన దారినే వారు సదా పాటించేవారు. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారిట్లనిరి. హదీసులో కూడ హజ్రత్ ఆయిషా రజియల్లాహు అన్‌హా ఉల్లేఖనము ప్రకారము ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సదా రెండు ధర్మబద్ధమైన మార్గములలో సులభమైన మార్గమునే అవలంబించేవారని గలదు.

(సీరతుల్ మహది సంపుటి 1, భాగం 3, పుట 637 ఉల్లేఖన సంఖ్య 697)

కొన్ని సార్లు వ్యవసాయదారులు విత్తనాలు వేసే, నాటు పెట్టే లేదా పంట కోసే సమయములో రమజాన్ వచ్చును. కూలీ పని చేస్తేనే పూట గడిచే కూలీలు ఉపవాసముండడం కష్టతరమగును. ఇటువంటి కూలీల గురించి గల ఆదేశమేమిటని ప్రశ్న ఉత్పన్నమయ్యెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. الاعمال بالنيات వీరు తమ స్థితులను రహస్యముగా యుంచుదురు. ప్రతి వ్యక్తి నిష్పాపరత, పరిశుద్ధతతో తన స్థితిని గమనించవలెను. ఎవరైనా ఉపవాసముండినను కూలీ చేయగలిగినచో ఉపవాసముండవచ్చును. లేనిచో అతడు రోగిగా పరిగణించబడును. అతనికి అవకాశము లభించినప్పుడు ఉపవాసముండవచ్చును. ఆయా ప్రాంతాలలో ప్రత్యేకించి వేసవి కాలంలో పగలు ఎక్కువగా ఉండును. తాపం కూడ అధికంగా ఉండును. అక్కడి కూలీలను గూర్చి కూడ తరువాతి రోజులలో ఉపవాసం ఉండవచ్చునని తెల్పిరి. మరల "వఅలల్లజీనా యుతీకూనహు" ను గూర్చి ప్రశ్నించగా దాని అర్థం శక్తిలేని వారని తెలుపడం జరిగినది.

(మల్ఫూజాత్ సంపుటి 9 పుట 394 ఎడిషన్ 1985 లండన్)

రమజాన్ మాసంలో ఉపవాసం ఉండుటకు శక్తి లేని వారు ఫిద్యా ఇచ్చెదరు. దీనిని గూర్చి ఏమి ఆదేశిస్తున్నారని ప్రశ్నించగా ఫిద్యా గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఫిద్యా ఎందుకని నా హృదయములో ఒక సారి ఆలోచన వచ్చెను. ఉపవాస అనుగ్రహము లభించుటకే ఈ ఫిద్యా నిర్ణయించబడెనని నాకు తెలిసినది. దైవ ఉనికియే అనుగ్రహము కలిగించును. ప్రతి వస్తువు దేవున్నే అడగవలెను. దేవుడు సర్వశక్తిమంతుడు. అతడు కోరినచో ఒక బలహీనునికి కూడ ఉపవాస అనుగ్రహము ప్రసాధించును. నా దృష్టిలో ఇలా దుఆ చేయవలెను. దేవుడా! ఇది నీ పవిత్ర మాసము. నేను దీనితో లబ్ధి పొందలేక పోవుచున్నాను. వచ్చే సం॥ సజీవముగా యుందునో లేదో తెలియదు. కనుక విడిచి పెట్టిన ఈ ఉపవాసములు యుండగలుగుతానో లేదో. ఇలా అనుగ్రహము పొందవలెను. ఇటువంటి హృదయమునకు అల్లాహ్ తఆలా శక్తి ప్రసాధించునని నాకు నమ్మకము గలదు.

(మల్ఫూజాత్ సంపుట4, పుట 258,259 ఎడిషన్ 1985 లండన్)

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర) ఇలా వ్రాసిరి, "ఫిద్యా ఇవ్వడం వలన ఉపవాసం తీరినట్లు కాదు. ఈ అదృష్ట మాసంలో తమ చట్టబద్ధమైన కారణాల వలన ఇతర ముసల్మానులతో కలసి ఆరాధనలు చేయలేనందుకే ఈ ఫిద్యా. ముందు ఈ కారణాలు రెండు రకాలుగా విభజించబడును. ఒకటి తాత్కాలికం, రెండవది శాశ్వతం. ఫిద్యా తమ శక్తి కనుగుణంగా ఈ రెండు స్థితులలోను చెల్లించవలెను. మొత్తానికి ఫిద్యా చెల్లించినవారు ఒకవేళ అతను ఈ సంవత్సరము పూర్తి చేయుదును, లేక వచ్చె సంవత్సరము పూర్తి చేయుదునని ఆలోచిస్తుండగానే అతని జబ్బు శాశ్వతంగా అతనిని అంటిపెట్టుకున్న స్థితులను వీడి ఒక సంవత్సరము తదుపరి, లేదా రెండు, మూడు సంవత్సరముల తదుపరి ఎప్పుడు స్వస్థత పొందినను ఉపవాసములను పూర్తి చేయుటకు ప్రయత్నించవలెను. అదే విధముగా ఇతరులకు ఒక సమయపు భోజనం తినిపించు స్తోమత గల అనారోగ్యులు, ప్రయాణికులు రమజాన్ మాసంలో అన్నార్తులకు భోజనం తినిపించవలెను. మరియు ఇతర రోజులలో ఉపవాసములను పూర్తి చేయవలెను. ఇదియే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అభిమతం. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రతి సంవత్సరము ఫిద్యా కూడ ఇచ్చేవారు. ఆ తరువాతి కాలంలో ఉపవాసంలను కూడ పూర్తి చేసేవారు. ఇతరులను కూడ ఈ విధముగానే ఆచరించమని ప్రోత్సహించేవారు.

(తఫ్సీరే కబీర్ సంపుటి2, పుట 389)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ఒకరు ఇలా ప్రశ్నించిరి. ఉపవాసముండలేని వ్యక్తి ఒక నిరుపేదకు భోజనము పెట్టవచ్చునా లేక ఖాదియాన్‌లోని అనాథాశ్రమానికి రూపాయలు పంపవచ్చునా? లేదా ఏదేని జమాఅత్ వ్యవస్థకు పంపుట సమంజసమేనా ?. అందుకు సమాధానంగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఏదైనా ఒకటే. తమ నగరములో అనాథకు భోజనము తినిపించినా లేదా ఏదేని అనాథ, బీదల పథకమునకు పంపవచ్చును. (మల్ఫూజాత్ సంపుటి 9, పుట 171 ఎడిషన్ 1985. లండన్) లేదా తనకు తెలిసిన వ్యక్తికి ఉపవాసము విడుచుటకు తినిపించవచ్చును.

తెలియక తినడం, త్రాగడంతో ఉపవాసము భంగము కాదు. ఉపవాసముల మాసములో లోపల కూర్చొని భుజించిన పిదప బయటికి వచ్చి చూడగా తెల్లవారినట్లు కనిపించినది. అలాంటప్పుడు ఆ ఉపవాసము మరల వుండుట అనివార్యమా లేదా అని ఒకరు ఒక లేఖ ద్వారా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ప్రశ్నించిరి. వారిట్లనిరి. తెలియక తిని, త్రాగినచో మరల ఉపవాసముండుట అనివార్యము కాదు. (మల్ఫూజాత్ సంపుటి 9, పుట 186. ఎడిషన్ 1985, లండన్) తెలియక తినినందున ఎలాంటి అభ్యంతరము లేదు.

వయసు విషయము గలదు. ఏ వయసులో ఉపవాసముండవలెను, వుండకూడదో చిన్నా పెద్దా అందరడుగురు. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు ఇట్లనిరి. చిన్న వయసు గల పిల్లలు ఉపవాసముండ కూడదని శాసనము సూచించెను. కాని యవ్వన దశకు చేరుకునే ముందు ఉపవాసములు యుండే అభ్యాసం వారికి తప్పక చేయించవలెను. 12, 13 సం॥ల వయసులో మొదటి ఉపవాసము యుండే అనుమతి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నాకిచ్చినట్లు నాకు గుర్తున్నది. కాని కొందరు అవివేకులు ఆరు ఏడు సం॥ వయసు గల పిల్లలతో ఉపవాసము పెట్టించెదరు. ఇందుకు మాకు పుణ్యము లభించునని భావింతురు. ఇది పుణ్య కార్యము కాదు, దౌర్జన్యము. ఎందుకనగా ఈ వయసు పెరుగుదలకు చెందినది. కాని యవ్వనము కంటే

EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR: MOHAMMAD AKBAR
Mobile. :(+91) 9948692101
e-mail :badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
:www.alislam.org

Title Code: PUNTEL00001
The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
Vol.1. Thursday 07 July 2016 Issue No.18

MANAGER
NAWAB AHMAD
Mobile. : (+91) 94170-20616
Tel : (+91)-1872-224757
e-mail :managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION:Rs.300/-

ముందు ఉపవాసములు విధిగావించబడే వయసు కూడ వచ్చును. అప్పుడు ఉపవాసముల అభ్యాసం చేయించవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుమతి మరియు సాంప్రాదాయంను చూసినచో 12 లేదా 13 సంవత్సరాల వయస్సులో ఉపవాసాల అభ్యాసం చేయించవలెను. మరియు ప్రతి సంవత్సరం కొన్ని ఉపవాసాలను పాటించునట్లు చూడవలెను. 18 సం॥ల వయసు వచ్చే వరకు ప్రతి సం॥ కొన్ని ఉపవాసముల అలవాటు చేయవలెను. నా దృష్టిలో ఇది యవ్వన వయసు. మొదటి సం॥ ఒక్క ఉపవాసము మాత్రమే యుండుటకు హాజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నాకు అనుమతినిచ్చిరి. హుజూరె అన్వర్ ఇట్లనిరి. 12, 13 సం॥ల వయసులో ఉపవాసమునకు అనుమతి ఇచ్చినప్పుడు ఒక్క ఉపవాసము మాత్రమే వుంచబడిరి. ఇందులో కేవలము ఉత్సాహముండును. ఈ ఉత్సాహము వలన పిల్లలు ఎక్కువ ఉపవాసము లుండుటకు ఇష్టపడదురు. కాని వారిని నివారించుట తల్లిదండ్రుల బాధ్యత. తరువాత ఒక వయసులో పిల్లలను ఉపవాసముండుటకు ప్రోత్సహించవలసి వచ్చును. బాల్యములో ఎక్కువ యుండకూడదని తల్లిదండ్రులు నివారించవలెను. అనంతరం యవ్వనములో ఎక్కువ యుండుటకు ప్రోత్సహించవవలెను. అన్ని వుండకుండా గమనించవలెను. చూపరులు కూడ అన్ని ఉపవాసములు ఎందుకు వుండడం లేదని విమర్శించకూడదు. ఎందుకనగా బాలుడు ఈ వయసులో అన్ని ఉపవాసములు యుండినచో తరువాత ఉపవాసములు వుండలేడు. ఇలాగే కొందరు పిల్లలు పుట్టుకతోనే బలహీనంగా యుంటారు. నేను చూచినాను. భేటి అగుటకు కొందరు నా వద్దకు తమ పిల్లలను తీసుకవచ్చెదరు. ఈ బాలుని వయసు 15 సం॥లు అని అందురు. కాని చూచుటకు వారు 7,8 సం॥ల వయస్కుల వలె యుందురు. నా దృష్టిలో ఇటువంటి పిల్లలు 21 సం॥ల వయసులో యవ్వన వయుసునకు చేరుదురు. ఇందుకు విరుద్ధముగా ఒక మంచి బలమైన బాలుడు 15 లేదా 18 సం॥ల వయసులో యవ్వనమునకు చేరును. అదే విధముగా మరి కొందరు తల్లిదండ్రులు వారి ఆరోగ్యవంతులైన పిల్లలను తీసుకరాగా వారు చూడడానికి 21 సంవత్సరముల వారిలా కనిపించెదరు కాని వాస్తవానికి వారి వయసు 15 సంవత్సరములు ఉండును. కాని ఒకరు నా ఈ మాటలను పట్టుకొని 18 సం॥లు యవ్వన వయసని నిర్ణయించుకొన్నచో అతడు నాపై లేదా దేవుని పై దౌర్జన్యము చేయక తన ప్రాణముపైనే దౌర్జన్యము చేయును. ఒక చిన్న వయస్కుడైన బాలుడు ఉపవాసములుండడం లేదని ఎవరైనా అన్నచో వారు తమపై దౌర్జన్యము చేయువారగుదురు.

(తఫ్సీరే కభీర్ సంపుటి2 పుట 385)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కుమార్తె హజ్రత్ నవాబ్ ముబారక భేగం గారు ఇట్లనిరి, యుక్త వయస్సుకు చేరుకోకుండా బాల్యంలోనే ఉపవాసాలు ఉండడంను వారు (అ) ఇష్టపడేవారు కాదు. కేవలం ఒకటి రెండు ఉపవాసంలు ఉన్నచో చాలును. హజ్రత్ అమ్మజాన్ నాతో ప్రధమ ఉపవాసంను పాటింపజేసినప్పుడు చాలా భారీగా ఇఫ్తార్ విందునిచ్చిరి. అనగా కేవలం మహిళలను మాత్రమే ఆహ్వానించిరి. ఆ రమజాన్ తరువాత రెండవ లేదా మూడవ రమజాన్‌లో మరల ఉపవాసంను పాటించుటకు నాకు అవకాశం లభించినది. నేను మరొకసార ఉపవాసంను పాటించినట్లు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి తెలియపర్చితిని. వారు (అ) గదిలో కూర్చోని ఉన్నారు. ప్రక్కనే స్టూల్ మీద రెండు పాన్‌లు కూడ ఉండెను. అందులో ఒక పాన్‌ను తీసి నాకుస్తు నీవు చాలా బలహీనంగా ఉన్నావు కావున ఈ పాన్‌ను తినుము అని ఇచ్చిరి. ఇప్పుడే ఉపవాసంను కొనసాగించకూడదు. ఉపవాసంను విరమించుకొమ్మని ఆదేశించిరి. అందుకు నేను పాన్‌ను తినుచు స్వాలిహ్ కూడా ఉపవాసం ఉన్నదని హుజూర్ గారికి తెలియపర్చితిని. ఆమే కూడ చిన్న వయస్కురాలే, ఆమె ఉపవాసంను కూడ విరమింపజేయుమని హుజూర్ గారికి తెలిపితిని. అందుకు హుజూర్ తీసుకరమ్మని తెలుపగా నేను స్వాలిహ్‌ను కూడ తీసుకవచ్చితిని. హుజూర్ రెండవ పాన్‌ను స్వాలిహ్‌కు ఇచ్చి ఉపవాసంను విరమింపజేసిరి. అప్పుడు నా వయస్సు బహుశా 10 సంవత్సరాలు ఉండవచ్చును.

(సేకరణ: మభారక రచనలు, ఆధారం పిఖ్హ తుల్ మసీహ్ పుట 21, భాగం రమజాన్, ఉపవాసం)

తరావీహ్ గురించి అక్మల్ గారు గోలేకీ ఒక లేఖ ద్వారా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ఇట్లు అడిగిరి. పవిత్ర రమజాన్‌లో రాత్రి లేచి ప్రార్ధన చేయు ఆదేశము గలదు. కాని సాధారణముగా కష్ట జీవులు, కూలీ పని చేసుకునేవారు, వ్యవసాయదారులు ఇటువంటి కర్మలు చేయుటకు వెనుకాడుదురు. కనుక రాత్రి చివరలో కాక రాత్రి ఆరంభములో వారికి 11 రకాతులు చదివించినచో సమంజసమేనా ? ఎలాంటి అభ్యంతరము లేదు చదవవచ్చునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సమాధానమిచ్చిరి.

(మల్ఫూజాత్ సంపుటి 9, పుట 65 ఎడిషన్ 1985, లండన్)

తరావీహ్ తహజ్జుద్‌నకు బదులు అయినప్పుడు 20 రకాతులు చదవడంలో అభ్యంతరమేమిటని ప్రశ్న వచ్చెను. ఇట్లనిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శాశ్వత పద్ధతి 8 రకాతులే. వారు తహజ్జుద్ సమయముననే చదివేవారు. ఇదే ఉత్తమమైనది. కాని రాత్రి ఆరంభములో చదువుట కూడ సమంజసమే. తహజ్జుద్ సమయమున 8 రకాతులు చదువుటయే మేలు. కాని రాత్రి అరంభములో చదివినా అభ్యంతరమేమి లేదు. ఒక కథనములో రాత్రి మొదటి భాగములో వారు (స) చదివినట్లు కూడ గలదు. ఆ తరువాత కాలంలో 20 రకాతులు కూడ చదువబడెను. కాని ఇంతకు ముందు ప్రస్తావించినదే శాశ్వత పద్ధతి.

(మల్ఫూజాత్ సంపుటి 10, పుట 113. ఎడిషన్ 1985, లండన్)

ఈ 20 రకాతులు లేదా ఎక్కువ రకాతుల విషయము తరువాతి విషయము. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పద్ధతి 8 రకాతుల తహజ్జుదే.

ఒక వ్యక్తి హజ్రత్ అఖ్దస్ సన్నిధిలో ఒక లేఖను వ్రాసిరి, దాని సారంశము ఏమనగా ప్రయాణంలో నమాజ్‌ను ఏవిధముగా చదువ వలెను. మరియు తరావీహ్ ను గూర్చి ఎలాంటి ఆదేశం గలదు. ఇట్లనిరి ప్రయాణంలో రెండు రకాతుల నమాజే సాంప్రదాయం. తరావీహ్ కూడ చదువవచ్చును. అప్పుడప్పుడు గృహములో ఒంటరిగగా కూడ చదువుకోవచ్చును. ఎందుకనగా తరావీహ్ నమాజ్ క్రొత్త నమాజ్ కాదు, వాస్తవానికి అది తహజ్జుద్ నమాజ్‌యే. వితర్‌ను మీకు నచ్చినట్లు సల్పవచ్చును.

(మల్ఫూజాత్ సంపుటి 10 పుట 22, ఎడిషన్ 1985,లండన్)

రమజాన్ గురించి ఈ కొన్ని విషయములుండెను. వీటిని నేను ప్రస్తావించినాను. ధర్మబద్ధతను పాటించుచు, అల్లాహ్ ప్రీతికి ప్రాధాన్యతనిచ్చుచు రమజాన్ ఉపవాసములతో ప్రయోజనము పొందు అనుగ్రహము అల్లాహ్ తఆలా మనకు కలిగించుగాక! (ఆమీన్)

## పశ్చిమ గోదావరి జిల్లా స్థాయి ఖిలాఫత్ దినోత్సవము

అల్లాహ్ తాలా అనుగ్రహంతో అహ్మదియ్య ముస్లిం జమాఅత్ కొత్తపల్లి, జిల్లా పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్‌లో తేది మే 31, 2016న జిల్లా అధ్యక్షుల అధ్వర్యంలో ఖిలాఫత్ దినోత్సమును ఘనంగా నిర్వహించుకోవడమైనది.

ఈ సమావేశం పవిత్ర ఖుర్‌ఆన్ పారాయణంతో ప్రారంభము కాగా, అనువాదంను గౌ॥ ముహమ్మద్ జీషాన్ అహ్మద్ (ముబల్లిఘ్, ముండూర్) చదివి వినిపించిరి. తదనంతరం కొత్తపల్లి అధ్యక్షులు షేక్ రహ్మతుల్లాహ్ గారు మధుర స్వరంతో ఇస్లామియా పధ్యంను వినిపించిరి. గౌ॥ మౌల్వి ముహమ్మద్ ఇస్మాయిల్ కాట్రపల్లి " ముస్లిం సమాజంలో ఖిలాఫత్ ఆకాంక్ష మరియు అహ్మదియ్య ఖిలాఫత్ " అనే ఆంశంపై ఉపన్యసించగా, గౌ॥ ఇనాయతుల్లాహ్ నర్సపూరం గారు "ఇస్లాం ధర్మ విశిష్టత" పై ప్రసంగించిరి. అనంతరం ప॥గో॥ జిల్లా అధ్యక్షులు వారు "ఖిలాఫత్ యొక్క ఆవశ్యకత" ఆంశంపై ప్రసంగించిరి. కొత్తపల్లి అధ్యక్షుల వారు సమావేశంలో పాల్గొనిన అతిథులందరికి కృతజ్ఞతలు తెలుపగా జిల్లా అధ్యక్షుల వారి దు:ఆతో ఈ సమావేశం ముగిసినది. ప॥గో॥ జిల్లాలో గల 18 గ్రామాల నుండి 170 మంది జమాఅత్ సభ్యులు, మౌల్వీలు, ముబల్లిఘ్‌లు ఈ సమావేశంలో పాల్గొనిరి. పాల్గొన్న వారందరికి మధ్యాహ్న బోజనము ఏర్పాటు చేయడమైనది. అల్లాహ్ తఆలా ఈ సమావేశమునకు సత్ఫలితములను జోడించుగాక! (ఆమీన్)

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None

మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz